


2లో..

# అంకితభావంతో పనిచేస్తే ఉద్యోగులకు గుర్తింపు

**కలెక్టర్ ఎం.హనుమంతరావు**

**భువనగిరి, జులై 31 ప్రభాతవార్త**
నిబద్ధత, చిత్తశుద్ధితో బిసి సంక్షేమం, ఇంచార్జి మైనారిటీ సంక్షేమ అధికారిగా


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 01, ఆగష్టు 2025 | 16 పేజీలు




# పంతుళ్ల పదోన్నతులకు.. కసరత్తు


## సబ్జెక్టుల వారీగా జాబితాలు సిద్ధం

విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేసిన విద్యాశాఖ అధికారులు ఇక ఉపాధ్యాయుల పదోన్నతులపై దృష్టి సారించారు. ముందుగా పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసేందుకు విద్యాశాఖ అధికారులు నిర్ణయించారు. అందులో భాగంగా నే సీనియారిటీ జాబితాలను జిల్లాల వారీగా సిద్ధం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదోన్నతులకు ఆమోదం తెలపడంతో అధికారులు సీనియార్టీ జాబితాలను సిద్ధం చేశారు. పదోన్నతుల షెడ్యూల్ను గురువారం రాత్రి విద్యాశాఖ అధికారులు విడుదల చేశారు.

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

- షెడ్యూల్ విడుదల చేసిన ప్రభుత్వం
- ఆగస్టు 2 నుంచి 11 వరకు పదోన్నతుల ప్రక్రియ
- ఖాళీల ఆధారంగా పదోన్నతులు
- ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ పూర్తి

ఎస్జీటీలు స్కూల్ అసిస్టెంట్లుగా, స్కూల్ అసిస్టెంట్లు ప్రధానోపాధ్యాయులు గా పదోన్నతి పొందనున్నారు. జూలై మాసంలోనే పదోన్నతులు పూర్తి కావాల్సి ఉండగా జాప్యం జరిగింది. ఆగస్టు రెండో వారం లోపు పదోన్నతులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా పదోన్నతులు జరుగుతాయి. సూర్యాపేట జిల్లాలో 998 పాఠశాలలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 1483 పాఠశాలలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 48 పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సీనియార్టీ ప్రకారం జాబితాలను జిల్లా విద్యాశాఖ అధికారులు సిద్ధం చేశారు. సూర్యాపేట జిల్లాలో 688 ప్రాథమిక, 78



2లో..



2లో..

# ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ద్వారా.. మరిన్ని వైద్య సేవలు

- అవసరమైన అన్ని వైద్య పరికరాలు, సౌకర్యాలను కల్పిస్తాం
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి
- డయాలసిస్ కేంద్రం ప్రారంభం



**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 31 :**
నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలోని అన్ని విభాగాలలో అవసరమైన వైద్య పరికరాలు, సౌకర్యాలను కల్పిస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఇందుకు గాను అవసరమైన ప్రతిపాదనలను తక్షణమే రూపొందించి సమర్పించాల్సిందిగా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.



2లో..

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

**తెలంగాణ ప్రభుత్వ గృహనిర్మాణ రాష్ట్ర కార్యదర్శి. వి.పి గౌతమ్**

**బీబీనగర్, జులై 31 ప్రభాతవార్త**
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, గృహ ప్రవేశాలకు సిద్ధంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గృహ నిర్మాణ కార్యదర్శి వి.పి గౌతం అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని కొండమడుగు గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో ముఖాముఖిగా మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు తీరును పరిశీలించి ఇండ్ల పథకంలో లబ్ధిదారులు నిర్మించుకున్న ఇండ్లను పరిశీలిస్తూ పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సొంత ఇంటి కలలు నిజం

## పంతుళ్ల పదోన్నతులకు కసరత్తు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రాథమికోన్నత, 184 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో 3790 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఇందులో 1694 ఎస్జీటీలు, 1750 మంది స్కూల్ అసిస్టెంట్లు, 157 గెజిటెడ్ హెడ్మాస్టర్లు మిగిలినవారు ఇతర కేటగిరీలకు చెందిన ఉపాధ్యా యులు పనిచేస్తున్నారు. ఖాళీల ఆధారంగా పదోన్నతులు నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నారు. జిల్లా పరిధిలో ఎస్ జి టి లకు, మల్టీ జోన్ 2 పరిధిలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు పదోన్నతులు దక్కనున్నాయి. వివిధ కేటగిరీల్లో 198 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు విద్యాశాఖ అధికారులు గుర్తించారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఖాళీలు 23, మిగిలినవి స్కూల్ అసిస్టెంట్లుగా అధికారులు గుర్తించారు. జూన్ 30 నాటికి ఏర్పడిన ఖాళీల ఆధారంగా పదోన్నతులు కల్పించనున్నారు. సబ్జెక్టుల వారిగా సీనియార్టీ జాబితాలను సిద్ధం చేసినట్లు ఈ మేరకు ప్రభుత్వానికి నివేదికలు పంపారు. జిల్లాస్థాయిలో విద్యాశాఖ అధికారులు తమ పని పూర్తి చేసుకున్నారు. ముందుగా బదిలీలు చేపట్టి ఆ తర్వాత పదోన్నతులు నిర్వహించాలని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభిప్రాయపడుతున్నారు. ముందుగా పదోన్నతులు చేపట్టా లని ప్రభుత్వము ఆదేశాలు జారీ చేయడంతో విద్యాశాఖ అధికారులు పదోన్నతులు నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నారు. షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలోవెంటనే ప్రక్రియను ప్రారంభించి సాధ్యమైనంత తొందరలో పూర్తి చేయనున్నారు. రాష్ట్ర రెండు నుంచి 11 వరకు పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేస్తారు.లేనిపక్షంలో విద్యార్థులు చదువు విషయంలో నష్టపోయే అవకాశం ఉంటుంది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులు లభిస్తున్నందున సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. షెడ్యూల్ విడుదలతో ఉపాధ్యాయ సంఘాల నాయకులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు ఉండాలని ప్రభుత్వము నిర్ణయించిన నేపథ్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయుల సర్దుబాటు పూర్తి చేశారు. ఏ ఏ పాఠశాలల్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు ఉన్నారా లేదా తదితర అంశాలను పరిశీలించి అందుకు అనుగుణంగా ఉపాధ్యాయుల సర్దుబాటు చేశారు. సూర్యాపేట జిల్లాలో 91 మందికి అవకాశం కల్పించారు. ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులను ఆయా మండలాల విద్యాశాఖ అధికారులకు చేరవేశారు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు ఉండగా 91 మంది ఉపాధ్యాయులను సర్దుబాటు చేసి ఉత్తర్వులు అందజేశారు. పారదర్శకంగా సర్దుబాటు చేసినట్లు విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. పాఠశాలల్లో ఒకటి నుంచి పదిమంది విద్యార్థులు ఉంటే ఒక ఉపాధ్యాయుడు ఉండేలా సర్దుబాటు చేశారు. 11 నుంచి 60 మంది విద్యార్థులు ఉంటే ఇద్దరు ఉపాధ్యాయులు, 61 నుంచి 90 మంది విద్యార్థులు ఉంటే ముగ్గురు ఉపాధ్యాయులు, 91 నుంచి 120 మంది విద్యార్థులు ఉంటే నలుగురు ఉపాధ్యాయులు, 121 నుంచి 150 వరకు విద్యార్థులు ఉంటే ఐదుగురు ఉపాధ్యాయులు, 151 నుంచి 200 మంది విద్యార్థులు ఉంటే ఆరుగురు ఉపాధ్యాయులు ఆపై ఉంటే ప్రతి 40 మందికి ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా సర్దుబాటు చేశారు. నల్లగొండ జిల్లాలోని 33 మండలాల్లో, యాదాద్రి భువనగిరి జిల్లాలోని 17 మండలాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ పూర్తి చేశారు. సర్దుబాటు ప్రక్రియ పూర్తి చేసిన అధికారులు ఇక పదోన్నతులపై దృష్టి సారించారు. ఆ తర్వాత బదిలీలు చేపట్టనున్నారు.



## ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ద్వారా ప్రజలకు మరిన్ని వైద్య సేవలు

(మొదటి పేజీ తరువాయి..)

గురువారం ఆయన నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అభివృద్ధిపరిచిన డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించారు. అంతే కాక డయాలసిస్ కేంద్రానికి వచ్చిన నూతన వైద్య పరికరాలను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ ఛాంబర్ లో ఆసుపత్రి వైద్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో వైద్య రంగాన్ని బలోపేతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ద్వారా ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించడంలో భాగంగా పోస్టుల భర్తీతో పాటు, ఎన్ఐసి, పిఐసి, ఆర్థోపెడిక్ తదితర అన్ని విభాగాలలో కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని, అలాగే బ్లడ్ బ్యాంక్ కు అవసరమైన రిఫ్రిజిరేటర్ ఇతర సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. ఇందుకు కావలసిన సౌకర్యాలు, వైద్య పరికారాలపై స్పష్టంగా ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. త్వరలోనే బ్లడ్ బ్యాంక్ ద్వారా ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రసవం తర్వాత తల్లికి,బిడ్డకు పనికి వచ్చేలా ఎం సి హెచ్ కిట్లను అందించేందుకు అన్ని వస్తువులతో కిట్లను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అవసరమైన సహాయాన్ని అందజేస్తామని తెలిపారు. ఖాళీగా ఉన్న ఫిజీషియన్, సర్జన్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఆస్పత్రికి అవసరమైన ఇతర మౌలిక వసతులు, భవనాలు, సివిల్ పనులు,పోస్టులకు సైతం ప్రతిపాదనలు సమర్పించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ అరుణ కుమారి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎం హెచ్ ఓ లోకసాని వేణుగోపాల్ రెడ్డి ,ఆసుపత్రి వైద్యులు, తదితరులు ఈ సమక్షా సమావేశానికి హాజరయ్యారు.

## ఇందిరమ్మ ఇంళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

(మొదటి పేజీ తరువాయి..)

చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని లబ్ధిదారులు వినియోగం చేసుకుని నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ళను కచ్చితంగా 400 నుండి 600 చదరపు అడుగుల్లో మధ్యనే నిర్మించుకోవాలని, ప్రభుత్వం అందించే రూ. 5 లక్షల తోనే నిర్మాణం పూర్తయ్యేలా ఇళ్లను నిర్మించుకోవాలని, ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. అనవసరపు ఖర్చులను పెట్టి లబ్ధిదారులు అప్పుల పాలు కావద్దని, పేదలపై ఎలాంటి భారం పడొద్దు అనేది ప్రభుత్వ నిర్ణయం తీసుకున్నదని, ప్రభుత్వమే రూ.5 లక్షల రూపాయలు చెల్లిస్తోంది అని, అన్ని వసతులతో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవచ్చని అన్నారు. ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రకారమే ఇళ్ల నిర్మాణాలు జరిగితే ఆర్థిక భారం ఉండదని, నిబంధన ప్రకారమే నిర్మాణాలు చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు ఇసుక , మట్టి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులు తమ నిర్మాణ పనులను చేస్తూ పోవాలని ఎక్కడ పనులను ఆపకుండా ముందుకు సాగుతూ ఉండాలని అన్నారు. లబ్ధిదారులు మేస్త్రీలకు అధికంగా డబ్బులు చెల్లించవద్దని, అవసరమైన మేర మాత్రమే స్టీల్ వాడుకోవాలని అన్నారు. లబ్ధిదారులు 12 ఎం ఎం స్టీల్ వాడితే సరిపోతుందని తెలిపారు. పునాదుల వరకే పిల్లలను నిర్మించిన ఇల్లు దృఢంగా ఉంటాయని వాటిపై భవిష్యత్తులో మరో అంతస్తు వేసిన తట్టుకునే సామర్థం ఉంటుందని లబ్ధిదారులకు తెలిపారు. అధికారులు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు పనుల ఫోటోలను అప్లోడ్ చేస్తూ సకాలంలో బిల్లులు అందే విధంగా లబ్ధిదారులకు సహకరించాలని అన్నారు. లబ్ధిదారులకు అధికారులు పనుల విషయంలో అవగాహన కల్పించకపోవడం పై అధికారులపై మండిపడ్డారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలల్లో ఎలాంటి అవకతవకలు జరిగితే సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, పిడి విజయసింహా, డిఈ నాగేశ్వరరావు, ఆలేరు డిఈ శ్రీరాములు, తహసిల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఐ వెంకట్ రెడ్డి హౌసింగ్ ఎఈ శివాజీ, పంచాయతీ కార్యదర్శి వై.వెంకటేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు చంద్రగాని కొండల్ గౌడ్, ఆకుల శేష హనుమంతరావు, మంద మాధవులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### డీఎంహెచ్ఓ కళావతి భాయ్

**తిరుమలాయపాలెం, జూలై 31 (ప్రభాతవార్త)**

వానాకాలం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం జిల్లా వైద్యాధికారి (డీఎంహెచ్ఓ) బి.కళావతి బాయ్ అన్నారు. తిరుమలాయపాలెం మండల పరిధిలోని చంద్రుతండా గ్రామాన్ని గురువారం ఆమె సందర్శించారు. గత వారం రోజులుగా గ్రామంలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపును పరిశీలించారు. అనంతరం సుబ్లేడు గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలోని ప్రజలను వైద్య సిబ్బంది అందజేస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..డెంగ్యూ జ్వరం ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, జ్వరంతో బాధపడుతున్న వారందరికీ రక్త నమూనాలు సేకరించాలని, అలాగే గ్రామంలో దోమలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని, నీటి ట్యాంకుల క్లోరినేషన్,వాటర్ లీకేజీలను సమీక్షి ంచాలని అధికారులకు సూచించారు. తాగునీరు కాచి వడపోసి తాగాలని, బయట ఆహార పదార్థాలు తీసుకోకుండా వేడి ఆహార పదార్థాలు భుజించాలన్నారు. జంక్ఫుడ్లకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా భోజనానికి ముందు చేతులు కడుక్కొని పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ దుర్గ, డాక్టర్ బి.వసుంధర,ఏ.ఎం.ఓ వెంకటేశ్వర్లు, హెచ్.ఈ.ఓ వెంకటరెడ్డి, సూపర్వైజర్ వెంకటేశ్వర్లు,ఏఎన్ఎం, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేస్తే ఉద్యోగులకు గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లాలో యాదయ్య విధులు నిర్వహించారని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ అధికారి యాదయ్య పదవి విరమణ అభినందన సన్మాన సభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై, రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ జి.వీరారెడ్డి, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావుతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... విధులలో ఎక్కడ కూడా అలసత్వం వహించకుండా ప్రతి సంక్షేమ పథకం అమలు పరచడంలో ఎంతో కృషి చేశారన్నారు. జిల్లాలో 2 శాఖలకు ,(బీసీ సంక్షేమం, ఇన్చార్జ్ మైనార్టీ) అధికారులుగా పనిచేయడం అంటే గొప్ప విషయమన్నారు. ఎన్ని పనులు చెప్పినా ఆలస్యం లేకుండా జిల్లాలో అన్ని సందర్భాల్లో అందరికంటే ముందు ఉంటారన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలలో బాగంగా ప్రభుత్వ పాఠశాలలో, సంక్షేమ హాస్టల్స్ లో మెనూ ప్రకారం విద్యార్థులకు మంచి ఆహారాన్ని అందించే విషయంలో



ఎప్పటికప్పుడు హాస్టల్ వార్డెన్ లతో సంభాషించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ హాస్టల్లో నిద్ర లో భాగంగా పిల్లలతో కలిసిమెలిసి ఉంటూ ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని తెలుసుకొని వాటి పరిష్కారం కోసం చర్యలు చేపట్టారన్నారు. హాస్టల్స్ లలో మంచిగా పనిచేశారు కాబట్టే విద్యార్థులకు ఏ ఇబ్బంది లేకుండా చూసుకున్నారన్నారు.ఒక అద్భుతమైన అధికారి విరమణ పొందడంతో జిల్లాలో ఒక లోటుగా ఉంటుందన్నారు.. రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ... సంక్షేమ శాఖలో పనిచేయడం వారి సేవలను కుల సంఘాలకు, బీసీ, మైనారిటీ సంక్షేమ అభివృద్ధికి వారి సేవలు ఎన్నో ఉన్నాయన్నారు. వివిధ సంఘాలకు ఎంతో సహకరించారన్నారు. ఏ పని చేసినా సౌమ్యంగా ఉంటూ పని పూర్తయ్యే వరకు నిరంతరం పనిలో నిమగ్నమవుతారన్నారు. ముందు ముందు జీవితంలో మంచిగా ఉండాలని కోరారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో కీలక బాధ్యత వహించి విద్యార్థులపై శ్రద్ధ వహించి విద్యార్థులకు ఏ ఇబ్బంది లేకుండా విధులు నిర్వహించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టి.జి. ఓ స్టేట్ ట్రెజర్ మందడి ఉపేందర్ రెడ్డి, జడ్పీ సీఈవో శోభారాణి, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, కలెక్టరేట్ ఏవో జగన్మోహన్ ప్రసాద్, టి. జి ఓ యూనియన్ సభ్యులు, టి ఎన్. జి. ఓ యూనియన్ సభ్యులు, జిల్లాలోని కుల సంఘ నాయకులు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా మాఫియా గుర్తు రట్టు నిందితుల అరెస్ట్, రిమాండ్ కు తరలింపు

చిట్యాల, జులై 31, ప్రభాతవార్త

ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతన్నకు పెట్టుబడి భారం పడకుండా ప్రభుత్వాలు సబ్సిడీపై యురియాను సరఫరా చేస్తున్నది. దీనిని ఆసరాగా తీసుకొని అక్రమార్కులు యూరియాను అక్రమ మార్గంలో ఇతర అవసరాలకు వాడుతున్నారు. స్వలాభర్జన కోసం ప్రభుత్వం రైతులకు ఇచ్చే సబ్సిడీ యూరియాను ఉపయోగించి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మార్గంలో బి ఎస్ 6 వాహనాల్లో ఉపయోగించే డి ఈ ఎఫ్ ను తయారు చేసి, రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో లేకుండా కృత్రిమ కొరత సృష్టిస్తున్న బీహార్, వెలిమినేడు గ్రామానికి చెందిన ముఠా గుట్టు రట్టు చేసినట్టు నల్లగొండ డి.ఎస్.పి కె శివరామిరెడ్డి తెలిపారు. గురువారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి శరత్చంద్ర పవార్ ఆదేశాల మేరకు కృత్రిమ ఎరువుల కొరత విషయంలో సి ఐ కే నాగరాజు, ఎస్సై ఎం రవికుమార్ తమ సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ నిర్వహించగా వెలిమినేడు వద్ద బీహార్ రాష్ట్రానికి చెందిన నాగదేవ శంకర్ యాదవ్ అనే వ్యక్తి నడుపుతున్న డాబా వద్ద, డి ఈ ఎఫ్ తయారు కేంద్రాన్ని పరిశీలించగా పారిశ్రామిక, వ్యవసాయ శాఖల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా యూరియా ఉపయోగించి డి ఈ ఎఫ్ తయారుచేస్తున్న విషయం తెలుసుకున్నారు.



అతడిని విచారించగా గత పది సంవత్సరాలుగా డాబా నడుపుతున్నట్లు, హోటల్ నిర్వహణ ద్వారా వచ్చే ఆదాయం కిరాయి, లేబర్ ఖర్చులకు సరిపోకపోవడంతో అక్రమ మార్గంలో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో రాజస్థాన్ కు చెందిన గుర్తుతెలియని వ్యక్తి ద్వారా చత్తీస్గడ్ రాష్ట్రంలో డి ఈ ఎఫ్ తయారీకి సంబంధించిన ట్రైనింగ్ తీసుకొని, ఐదు లక్షల రూపాయలు విలువ చేసే యంత్రాన్ని కొనుగోలు చేసి వెలిమినేడు లో శ్రీహర్ష ఎంటర్ప్రైజెస్ పేరు మీద డి ఈ ఎఫ్ తయారు చేయుచున్నాడు. మొదట్లో హైదరాబాదులో యూరియా బస్తా 1500 కొనుగోలు చేసి తయారు చేశాడు. వచ్చిన లాభం సరిపోక పోవడంతో గ్రామానికి చెందిన గోలి శంకరయ్య ద్వారా వేలిమినేడు సింగిల్ విండో కార్యాలయంలో పనిచేయుచున్న మేడగోని దుర్గయ్య ను కలిసి సొసైటీ ద్వారా రైతులకు తక్కువ ధర కు ఇచ్చే యూరియాను తనకు ఇప్పిస్తే బస్తాకు 30 రూపాయలు కమిషన్ ఇస్తానని ఒప్పందం చేసుకున్నాడు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చు అని దురుద్దేశంతో దుర్గయ్య ప్రభుత్వ విధులను దుర్వినియోగం పరుస్తూ రైతులకు ఇవ్వాల్సి న యురియాను వారికి తెలియకుండా ఆధార్ కార్డు, వేలిముద్రలు వాడుకొని ఇచ్చిన దానికంటే ఎక్కువ బస్తాలు రిజిస్టర్ లో నమోదు చేసుకొని అట్టి 70 బస్తాలను వీరికి అమ్మడు. 14 పసుపు రంగు నిండు యూరియా బస్తాలను, 52 తెలుపు రంగుల నిండు యూరియా బస్తాలను, 27 కాళీ బస్తాలను, ఒక బొలెరో వాహనం, ఆటోలను 16 ప్లాస్టిక్ డ్రమ్ములను లను స్వాధీన పరుచుకున్నట్లు ఆయన తెలిపారు. ఎవరైనా రైతులకు అవసరమయ్యే ఎరువులను అక్రమ మార్గంలో వాడుకున్న, నిలువ చేసిన, కృత్రిమ కర్త సృష్టించిన, రైతులకు ఇబ్బంది కలిగిస్తే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని నిందితులను అరెస్టు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా సి ఐ నాగరాజు, ఎస్సై రవికుమార్ సిబ్బంది కానిస్టేబుల్ వెంకట్, కలీం, సాయి, గణేష్, జాన్ రెడ్డి, వెంకటేష్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# సాగర్‌లో పర్యాటకుల సందడి నెలకొంది

**26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్న అధికారులు**

**సాగర్ అద్భుత దృశ్యాలను తిలకిస్తున్న పర్యాటకులు**

**ఇన్ఫ్లో,297.4350 క్యూసెక్కులు,ఔట్ఫ్లో312.0450,క్యూసెక్కులు**

**కృష్ణమ్మ జలధార అందాలను కెమెరాలలో బంధిస్తున్న పర్యాటకులు**

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జులై 31** నాగార్జునసాగర్ లో పర్యాటకుల సందడి నెలకొంది ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రస్టు గేట్లు 26 తెరిచి రెండవ రోజు కావడంతో ఈ అద్భుత దృశ్యాలను చూసి తిలకించేందుకు పర్యాటకులు భారీగా ఇక్కడికి వచ్చారు, రాష్ట్రం నుండే కాకుండా ఆంధ్రప్రదేశ్ మరియు,ఇతర రాష్ట్రాల నుంచి పర్యాటకులు సాగర్ అందాల దృశ్యాలను చూసి తిలకించారు,ప్రాజెక్ట్ అందాలను పర్యాటకులు వారి సెల్ ఫోన్ కెమెరాలలో చిత్రాలను బంధించారు,సాగర్ లో ప్రధానంగా ఉన్న పర్యాటక కేంద్రాలు, బుద్ధవనం,సాగర్ ప్రాజెక్టు,ఎత్తిపోతల, అనుపు,ఎత్తిపోతల,కృష్ణానదిలో లాంచి విహారయాత్ర జలాశయం మధ్యలో ఉన్న నాగార్జున కొండకు లాంచి ప్రయాణం,విజయవిహార్ అతిథి గృహం,న్యూ బ్రిడ్జి,తదితర ప్రాంతాల్లో పర్యాటకులు సందడి చేశారు.సాగర్ జలాశయం లో ఈ సమయంలో పర్యాటక ఆకర్షణగా మారినప్పటికీ,భద్రతా చర్యలను పాటించాలని అధికారులు హెచ్చరిస్తున్నారు ప్రాజెక్టు సమాచారం..ప్రాజెక్టు, 26గేట్లు,5 గేట్లు అడుగుల మేర ఎత్తడంతో స్పిల్‌వే ద్వారా 29191, క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది.జలాశయం పూర్తి నీటి మట్టం 590 అడుగులు కాగా,ప్రస్తుతం 585.90,అడుగులుగా



ఉంది,జలాశయం పూర్తి నీటి నిల్వ సామర్థం 312.0450, టీఎంసీలు కాగా,ప్రస్తుతం 196404, టీఎంసీల నీరు నిల్వ ఉంది.ఇన్ఫ్లో, 243409 క్యూ సెక్కులుగా ఉండగా, ఔట్ఫ్లో 243409 క్యూసెక్కులుగా కొనసాగుతుంది, భారీ నీటి విడుదల కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లో అవసరాలను తీర్చుడమే కాక,వరద నియంత్రణకు కూడా దోహదపడుతోంది.

# డి39 డి40 కాల్వలకు వెంటనే నీటిని విడుదల చేయాలని రైతుల ధర్నా

జూలై 31 ప్రభాతవార్త తిప్పర్తి

రైతుల ధర్నాకు మద్దతు పలికిన బి ఆర్ ఎస్ , సిపిఎం నాయకులు. తిప్పర్తి మండలం పై అధికారులు వివక్ష విడాలి తిప్పర్తి మండల కేంద్రంలో డి 40, డి 39 కాలువలకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేసి చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని తిప్పర్తి మండల కేంద్రంలో రైతులు రాస్తారోకో చేయడం జరిగింది,నాగార్జునసాగర్ నుండి 26 గేట్ల ద్వారా నీళ్లు పోతున్నప్పటికీ, జిల్లా మంత్రులు, శాసనసభ్యులు కనీసం అవగాహన లేకుండా నల్లగొండ జిల్లాను ఎండ పెడుతున్నారు. ఉదయ సముద్రం 1.5 టిఎంసి పూర్తిస్థాయిలో నింపి ఆయకట్టు పరిధిలోని అన్ని చెరువుల నింపి, రైతులకు పంటల కోసం నీరు అందించాలని డిమాండ్ చేశారు, అధికారులు వారాబంది పేరుతో ఐటిపాముల కాలువకు వారం రోజులు నీళ్లు వదులుతున్నారు. కానీ తిప్పర్తి మండలం లోని దీ 40,దీ 39 కాల్వకు వారబంది అమలు చేయడం లేదు. ఎందుకంటే మాకు వదిలినప్పుడు ఐటిపాముల కాలువ సగం పోతున్నది మరియు గేట్లు పైకి ఎత్తడం లేదు, అధికారులు, పూర్తిస్థాయిలో చివరి ఆయకట్టు వరకు నీరు పోవడానికి కావలసినటువంటి ప్రణాళికలు చేయడం లేదు ,ఇప్పటికైనా అధికారులు కాలువ వెంట తిరిగి అన్ని చెరువులను నింపే విధంగా ప్రయత్నం చేయాలని అన్నారు.తిప్పర్తి మండలాన్ని ఎండబెట్టి తన సొంత గ్రామమైన బి వెల్లంల ప్రాజెక్టుకునీళ్ళు తీసుకుపోవడం అంటే తిప్పర్తి మండల ప్రజలని అవమానించడం తప్ప ఇంకొకటి కాదు, నకిరేకల్ శాసనసభ్యులు తన ప్రాంతంలోని చెరువులు నింపుకోవడం కోసం పనిచేసినప్పుడు మరి నల్లగొండ శాసనసభ్యులు మంత్రి తనకు ఓటు వేసిన తిప్పర్తి మండల ప్రజానీకం పైన ఎందుకు వివక్ష చూపుతున్నాడో ప్రజలకు వివరించాలని అన్నారు. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు కళ్ళు తెరిచి రాజకీయాలు పక్కన పెట్టి తిప్పర్తి మండలం లోని చెరువుల నింపే విధంగా అధికారుల పైన స్థానిక మంత్రి పైనా ఒత్తిడి తీసుకొచ్చి ప్రజానీకాన్ని ఆదుకోవాలని కోరారు . ఆదివారం వరకు మాకు పూర్తిస్థాయిలో కాలువలు వదలక పోతే సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం రైతులతో కలిసి ముట్టడిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో... మాజీ జెడ్పిటిసి తండు సైదులు గౌడ్, బిఆర్ఎస్ నాయకులు కందుల లక్ష్మయ్య, సిపిఎం మండల కార్యదర్శి మన్నెం బిక్షం, రైతులు గుండెబోయిన రామచంద్ర, గుండేబోయిన సైదులు, రొట్టెల జానయ్య, దేవి రెడ్డి లింగారెడ్డి, చింతకుంట్ల దయాకర్ రెడ్డి, , బైరగోని శ్రీను జాకటి బాలయ్య, కట్ట కిట్టు, గుండు రవి, జానీ పాషా, కస్పరాజు వెంకన్న, రొట్టెల సైదులు, మర్రి వెంకన్న, దేవిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు



## నేరాలు-దారుణాలు

# పోక్సో కేసులో వ్యక్తికి 21 ఏండ్ల జైలు, రూ.30 వేల జరిమానా

**కట్టంగూర్, జూలై 31, ప్రభాతవార్త, పోక్సో** కేసులో దోషిగా తేలిన వ్యక్తికి ఎస్సీ, ఎస్టీ నల్లగొండ జిల్లా కోర్టు 21 ఏండ్ల కారాగార శిక్ష, రూ.30 వేల జరిమానా విధిస్తూ గురువారం తీర్పు వెలువరించింది. కేసు వివరాలను కట్టంగూర్ ఎస్ఐ మునుగోటి రవీందర్ వెల్లడించారు. నార్కట్‌పల్లి మండలం చిప్పలపల్లి గ్రామానికి చెందిన వలిగొండ వెంకన్న కట్టంగూర్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికను ప్రేమిస్తున్నానని మాయమాటలు చెప్పి గర్భవతిని చేసి పెళ్లికి నిరాకరించాడు. దీంతో ఆ బాలిక 2018 ఏప్రిల్ 20న కట్టంగూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ రంజిత్ కేసు నమోదు చేశాడు. శాలిగౌరారం అప్పటి సీఐ క్యాస్ట్రోరెడ్డి నిందితుడిని అరెస్ట్ చేశారు. విచారణ అనంతరం అంతిమ నివేదికను కోర్టులో సమర్పించాడు. దీనిపై గురువారం నల్లగొండ ఎస్సీ, ఎస్టీ కోర్టులో వాదనలు ముగియగా సదరు వ్యక్తి దోషిగా తేలాడు. దీంతో అతడిని 21 ఎండ్ల జైలు శిక్ష, రూ.30 వేల జరిమానా విధిస్తూ అడిషనల్ జిల్లా న్యాయమూర్తి రోజా రమణి తీర్పు వెలువరించినట్లు ఎస్ఐ రవీందర్ తెలిపారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తాం

**నూతన రేషన్ కార్డులు జారీ నిరంతరం పక్రియ**

**గత పాలనలో రేషన్ కార్డుల ఉసెత్తని బిఆర్ఎస్ ప్రభుత్వం**

**నియోజకవర్గంలో 11,736 కొత్త రేషన్ కార్డులు జారి**

**దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



**పెద్ద అడిశర్లపల్లి,31 జూలై,ప్రభాతవార్త:** నూతన రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ జరిగేదని, కార్డులు రాని వారు బాధపడొద్దని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇంటిని ఇస్తామని దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు, గురువారం నాడు అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద వైష్ణవి ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లుగా రాష్ట్రాన్ని పాలించిన వారు ఒక్క రేషన్ కార్డును కూడా ఇవ్వలేదని, ఇందిరమ్మ రాజ్యంలో 5 లక్షల పై చిలుకు రేషన్ కార్డులను అందజేస్తామన్నారు, ఇది పేదల ప్రభుత్వమని, వారికి అండగా ఉంటామని, ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకుంటా మన్నారు, ఇందిరమ్మ రాజ్యంలో మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నిర్మటి సతీష్ రెడ్డి, మండల అధ్యక్షులు వీరబోయిన ఎల్లయ్య, మాజీ జెడ్పిటిసి సభ్యులు అలుగుబెల్లి శోభారాణి ఏవి రెడ్డి, మాజీ ఎంపీపీలు వంగాల ప్రతాప్ రెడ్డి, తేర సత్యనారాయణరెడ్డి,జిల్లా నాయకులు డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి, ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్ ,ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్, దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, తాసిల్దార్ జయశ్రీ , ఎంపీడీవో ఎల్, చంద్రమోళి మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి పాఠశాలలో స్కూల్ కౌన్సిల్ ఎన్నికలు



**హాలియా, ప్రభాతవార్త, జూలై 31:** హాలియా మున్సిపాలిటీలోని కృష్ణవేణి పాఠశాలలో స్కూల్ కౌన్సిల్ ఎన్నికల కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ పోస్టులకు నామినేషన్లను సమర్పించి పాఠశాలలో ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. పాఠశాలలోని విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకొని తమకిష్టమైన అభ్యర్థులకు ఓటు వేశారు. అనంతరం పాఠశాల చైర్మన్ నిమ్మల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని రాజకీయాలు, ఎన్నికల నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రంగారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు కత్రం విద్యా చేయూత



*అనంతగిరి జులై 31 ప్రభాత వార్త:*

కత్రం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని మొగలాయికోట గ్రామంలో కత్రం విద్యా చేయూత అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా కత్రం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కత్రం శ్రీకాంత్ రెడ్డి తన ట్రస్టు ద్వారా అదే గ్రామానికి చెందిన నెమ్మాది శ్రావ్య గురుకుల లో చదువుకుంటూ ఐఐటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి కేరళ రాష్ట్రంలో సీటు పొందారు కాగా విద్యార్థిని తల్లిదండ్రులు ఆర్థిక స్తోమతతో చదువు భారంగా మారడంతో విషయాన్ని తెలుసుకున్న కత్రం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు విద్యార్థినికి ఐఐటి పూర్తయ్యే వరకు బాధ్యతను తాము తీసుకొని విద్యార్థిని తల్లిదండ్రులకు మొదటి సెమిస్టర్ కు రూ. 45వేలు చెక్కును అందజేశారు. అదేవిధంగా మోతే గ్రామానికి చెందిన భాను సంజీవ్ ఎన్ఐటిలో బీటెక్ ఈసీఈ 4వ సంవత్సరం చదువుతుండగా ఫీజు కట్టేందుకు ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న కత్రం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కత్రం విద్య చేయుత ద్వారా రెండు సెమిస్టర్స్ కి సంబంధించి రూ. 90వేలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమానికి పలువురు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు డబ్బు సంపాదించే వారిలో ఎక్కువ మంది ఆస్తులు పెంచుకునేందుకు ఆలోచన చేస్తుంటారని, కానీ ఇలా సమాజం కోసం డబ్బువెచ్చించే వాళ్ళు చాలా అరుదుగా ఉంటారన్నారు. పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం కత్రం విద్య చేయూత అనే కార్యక్రమాన్ని చేపట్టి పేద కుటుంబంలో విద్య భారంగా మారిన ఎంతో మంద విద్యార్థులకు చే యూ త న ం ది ం చ డ ం స్ఫూర్తిదాయకమన్నారు. ఉద్యోగ రీత్యా విదేశాల్లో స్థిరపడినప్పటికీ అనేక సేవా కార్యక్రమాలతో పాటుగా కత్రం ఆరోగ్య సేవ అదేవిధంగా ఇప్పుడు కత్రం విద్యార్థుల పేరుతో విద్యాభివృద్ధి కోసం కత్రం శ్రీకాంత్ రెడ్డి కృషి చేయడం అభినందనీయమన్నారు. అనంతరం కత్రం చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన సభ్యులు కత్రం కిరణ్ రెడ్డి మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. పేద కుటుంభాల్లో విద్య భారంగా ఉండి ఉన్నత చదువులకు దూరంగా ఉంటున్న ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఎంతో కొంత సాయం చేయాలన్న ఉద్దేశ్యంతోనే కత్రం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కత్రం శ్రీకాంత్ రెడ్డి కత్రం విద్యా చేయూత అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారాన్నారు. నిరుపేద కుటుంబాల్లో చదువు భారం కావద్దనే చదువు పట్ల ఆసక్తితో ఉత్తమ ఫలితాలను సాధించి ఉన్నత చదువులు చదువుకునే ప్రతి యువతీ యువకులకు కత్రం విద్యా చేయూత అండగా నిలుస్తుందని అన్నారు. కత్రం ట్రస్టు ద్వారా సహాయం తీసుకునేవారు విద్యా, ఉపాధి రీత్యా ఉన్నత స్థానాలకు చేరుకొని తిరిగి మీ ద్వారా కొంతమంది పేద విద్యార్థులకు విద్యను అందించే స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు కత్రం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కత్రం శ్రీకాంత్ రెడ్డి కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కత్తరం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, కిష్టాపురం, మొగలాయి కోట గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




## క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహన

*నడిగూడెం, జూలై 31, ప్రభాతవార్త:*



మండల లోని కాగిత రామచంద్రపురం గ్రామంలో గురువారం క్షయ వ్యాధి నిర్ధారణ క్యాంపు ఆక్టివ్ కేస్ ఫైండింగ్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సూపర్వైజర్ విజయకుమార్ మాట్లాడుతూ క్షయ వ్యాధిని ముందస్తుగా గుర్తించినట్లయితే ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆరు నెలల పూర్తికాలను మందులు వాడినట్లయితే చివరి పూర్తిగా నయం అవుతుందని అన్నారు. ఈ క్యాంపులలో క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వారితోపాటు, 60 సంవత్సరాల పైబడిన వారు పొగాకు తాగేవారు, మద్యం సేవించే వారు, షుగర్ పేషెంట్లు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, అందరు కూడా పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ప్రతి గ్రామంలో క్యాంపు పెట్టినప్పుడు అందరూ తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వ్యాధిని నిర్ధారించుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీబి నోడల్ పర్సన్ కృష్ణమూర్తి, ఎం ఎల్ హెచ్పి మహేశ్వరి, ఏఎన్ఎం రమాదేవి, ఆశాలు ఉమా, ధనలక్షి ్మ, శుక్లావతి రమణకుమారి పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఏపీఎంకు ఘనంగా సన్మానం



*అనంతగిరి జులై 31 ప్రభాత వార్త:*

మండల కేంద్రంలో ఏపీఎంగా 7 సంవత్సరాలుగా విధులు నిర్వహించి బదిలీపై తిరుమలగిరి మండలం వెళ్తున్న క్రమంలో ఏపీఎం లక్షి ్మకి మండల సమైక్య సిబ్బంది కార్యాలయంలో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో తన అనుభూతిని అధికారులు, ఉద్యోగులతో పంచుకున్నారు. లక్షి ్మ విధులు పట్ల నిబద్ధత చేసిన సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ మేనేజర్, మండల సమైక్య ఒబిలు నాగలక్షి ్మ, కవిత, సిసిలు యేసు, లక్షి ్మ, వివోలు తదితరులు పాల్గొన్నారు.

## చిత్తశుద్ధితో పనిచేస్తేనే గుర్తింపు



*నడిగూడెం, జూలై 31, ప్రభాతవార్త:*

విధి నిర్వహణలో చిత్తశుద్ధి అంకితభావంతో పనిచేసినప్పుడే సరైన గుర్తింపు లభిస్తుందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు అన్నారు. గురువారం పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన భూపతి సత్యనారాయణ గురువారం పదవీ విరమణ సందర్భంగా పాఠశాలలో గురువారం జరిగిన వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో మాట్లాడారు. ఉపాధ్యాయులతో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ శేష జీవితాన్ని సమాజ సేవకు ఉపయోగించాలని, వారు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షి ంచారు. విధులను చిత్తశుద్ధితో నిర్వహిస్తూ అందరి మన్ననలను పొందారని అన్నారు. సన్మాన గ్రహీత సత్యనారాయణ మాట్లాడుతూ పని చేసిన కాలంలో సహకరించిన పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బందికి, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సామినేని శ్రీనివాసరావు, డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు, బత్తిని శ్రీనివాసరావు, వేపూరి పర్వతాలు, నాగేశ్వరరావు, పాతకోట్ల లలిత, సిఆర్పి రామారావు, పాఠశాల సిబ్బంది ఏం సత్యనారాయణ, తూము వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి



*నడిగూడెం, జూలై 31, ప్రభాతవార్త:*

నేడు హుజూర్నగర్ లో జరిగే దివ్యాంగుల ఆసరా పెన్షన్ల జిల్లా సన్నాహక సభను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో ఎం ఎస్ పి ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు మిట్టగనుపుల మోషే మాదిగ మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలు ప్రభుత్వము వెంటనే పరిష్కరించాలన్నారు. ఆసరా పెన్షన్లు పెంచుతామని నేటికి అమలు చేయలేదన్నారు. వారి సమస్యలు పరిష్కరించేంతవరకు ఉద్యమిస్తామన్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రామాలయ స్థలంలో మద్యం దుకాణాలను తొలగించాలి

*అనంతగిరి జులై 31 ప్రభాత వార్త:*

మండల పరిదిలోని వెంకట్రాంపురం, రామిరెడ్డిపాలెం సెంటర్లోని రామాలయం స్థలంలో కొందరు అక్రమంగా ఏర్పాటు మద్యం దుకాణాలను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు. రామాలయం చుట్టూ ఖాళీ మద్యం సీసాలు, ప్లాస్టిక్ గ్లాసులు చెత్తచెదారంతో నిండిపోయిందని, తరచుగా గ్రామస్తులు రామాలయంలో పూజలు నిర్వహించుకునేందుకు వెళ్తుండగా మద్యం సీసాలు దర్శనమిస్తుండటంతో తీవ్ర మనస్తాపానికి గురి అవుతున్నట్లు తెలిపారు. రామాలయం ఎదుట నూతన బస్టాండ్ నిర్మించేందుకు గ్రామస్తులు ముందుకు వచ్చి నిధులు సమీకరించినప్పటికి అక్రమ మద్యం దుకాణాలు ఉండటంతో బస్టాండ్ నిర్మాణం ఆగిపోందని తెలిపారు. అంతేకాక దేవాలయ స్థలంలో మలమూత్ర విసర్జన చేస్తూ దేవాలయాన్ని అపవిత్రం చేస్తున్నారని వాపోయారు. రాత్రి 12గంటల వరకు మద్యం సేవిస్తుండటంతో వెంకట్రాంపురం ఇందిరమ్మ కాలనీ, రామిరెడ్డి పాలెం మహిళలు ఇంటినుండి బయకు రావాలంటే భయాందోళనకు గురి అవుతున్నారని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే దేవాలయ ఇప్పటి వరకు ఉన్న తాత్కాలిక నిర్మాణాలు ఉండగా సిమెంటు ఇటుకలతో నిర్మాణాలు చేపట్టడం గమనార్హం. ఆధికారులు వెంటనే స్పందించి అక్రమ మద్యం దుకాణాలపై చర్యలు చేపట్టి వాటిని తొలగించాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## విధుల పట్ల నిరక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

*అనంతగిరి జులై 31 ప్రభాత వార్త:*



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా డి ఎం హెచ్ ఓ డాక్టర్ చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, సీజనల్ వ్యాధులు ప్రబులుతున్న దృష్ట్యా గ్రామాల్లో సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని గ్రామాలలో ఫీవర్ సర్వే నిర్వహించాలని ఆదేశించారు. వ్యాధి నిరోధక టీకాల విభాగంలో ఉన్న ఐ ఎల్ ఆర్, డీఫ్రిజిలను తనిఖీ చేసి వ్యాక్సిన్ క్యారియర్లో ఐస్ ప్యాక్స్ ను కండిషన్ చేసిన అనంతరం వ్యాక్సిన్ క్యారియర్ తీసుకువెళ్లాలని, కోల్డ్ చైన్ ను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలన్నారు. విధుల పట్ల సిబ్బంది నిరక్ష ్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటానని అన్నారు. వారి వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ పుష్పలత, పిహెచ్ఎన్ అనంతలక్షి ్మ, స్టాఫ్ నర్స్ ధనలక్షి ్మ, ఫార్మసిస్ట్ కృష్ణ తదితరులు సిబ్బంది ఉన్నారు

## సరిపడా యూరియా అందజేయాలి

*నడిగూడెం, జూలై 31, ప్రభాతవార్త:*



ఒక్కొక్క రైతుకు రెండు బస్తాల యూరియా మాత్రమే అందజేస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నందున సరిపడ యూరియా అందజేయాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. వల్లాపురంలో గురువారము పార్టీ సమావేశంలో మాట్లాడుతూ రెండు బస్తాల యూరియా సరిపోదని పేర్కొన్నారు. ప్రభుత్వ ము యూరియా కొరత లేకుండా చూడాలన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదని వరినాట్ల సమయంలో యూరియా కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంప్లెక్స్ ఎరువుల ధరలు విపరీతంగా పెరిగాయి అన్నారు. పది ఎకరాలు ఉన్న రైతుకు కూడా రెండు బస్తాల యూరియా ఇస్తే ఏ మూలకు సరిపోతుందన్నారు. కార్పొరేటు మాయాజాలంలో మోడీ ప్రభుత్వం ఉందన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అంటగట్టేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఎత్తిపోతల పథకాల ద్వారా సాగర్ నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉరుమెల్ల వెంకటాచార్య. హనీఫ్, సైదా హుస్సేన్, వెంకటాచారి, కాశీం సాహెబ్, కళావతి, నవీన్, ఉపేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఏపీఎం కు ఘన సన్మానం

*మునగాల జులై 31 ప్రభాతవార్త*

బదిలీపై వెళ్తున్న ఏపీఎం నగేష్ కు సన్మాన సంఘాలు తోటి సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మండలంలో సమ భావన సంఘాల బలోపేతానికి ఏటీఎం ఎంతగానో కృషి చేశారన్నారు. ఉద్యోగంలో బదిలీలు సహజమని అన్నారు. వివోఏ లను విబికేలను సమన్వయంతో ముందుకు నడిపించి మండల వ్యాప్తంగా సమ భావన సంఘాలు ఆర్థికంగా బలోపేతానికి తన వంతుగా కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వి బి కే లు వీఏలు సమభావన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు

*బీబీనగర్ జూలై 31 ప్రభాతవార్త:*

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను ప్రభుత్వం అందజేస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండెం ప్రభాకర్ అన్నారు. మండలంలోని మహదేవపురం గ్రామంలో గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న రేషన్ కార్డును లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు, సన్న బియ్యం అందిస్తున్న ఘనత దేశంలోనే తెలంగాణ రాష్ట్రానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గాండ్ల రమేష్, ఉప సర్పంచ్ దండెం అనిత,



పంచాయతీ కార్యదర్శి మాధవి, నాయకులు వెంగళ భూపాల్ రెడ్డి, చెవుల సత్తిరెడ్డి, భాదిని ఆంజనేయులు, వెంగళ శేఖర్ రెడ్డి, మునిగళ్ళ గంగయ్య లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం

*భువనగిరి రూరల్ జూలై 31 ప్రభాతవార్త*

: ప్రజా సమస్యలు పరిష్కరించడమే మా లక్ష   ్యం అని, నియోజకవర్గం అభివృద్ధి చేయడమే లక్ష   ్యంగా పనిచేస్తున్నామని స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం భువనగిరి పట్టణ కేంద్రంలోని సింగన్నగూడెంలో డబుల్ బెడ్రూం ఇండ్ల మౌలిక సందుపాయల పనులను, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూడబుల్ బెడ్రూం ఇండ్ల మౌలిక వసతులు కల్పించడమే లక్ష   ్యంగా పనులు కొనసాగుతున్నాయని త్వరితగతిన పూర్తి చేసి రెండు నెలల్లో లబ్ధిదారులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు ముగిసినందున త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రధమ లక్ష   ్యమని మంత్రుల సహకారంతో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని అన్నారు. పదేళ్ల అధికారంలో ఉండి గురుకులాల సమస్యలు ఎందుకు పరిష్కరించలేదో హరీష్ రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక ప్రభుత్వంపై చెడు ప్రచారం చేస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని



అన్నారు. భువనగిరిలో బీసీ డిగ్రీ కళాశాల త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నూతనంగా నిర్మించడానికి సంక్షేమ హాస్టళ్లకు నిధులు మంజూరు చేశామని, అమ్మ ఆదర్శ పాఠశాలలకు 2 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. కాలువలు పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందించడమే లక్ష   ్యంగా పనిచేస్తున్నామని అన్నారు. కార్యకర్తలు సమన్వయంతో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది ఇస్మాయిల్ ఆశయాలను కొనసాగిద్దాం

*భువనగిరి రూరల్ జూలై 31 ప్రభాతవార్త*

: సీనియర్ న్యాయవాది ఇస్మాయిల్ స్ఫూర్తితో న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా న్యాయవాదులు ఐక్యంగా ఉండి పోరాడుదామని ఐలు జిల్లా అధ్యక్షులు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా. బొల్లెపల్లి కుమార్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ హాలులో ఎండి. ఇస్మాయిల్ గారి 2వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ ఇస్మాయిల్ న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారని, పేదప్రజలుకు అండగా ఉంటూ చట్టపరంగా ఎదుర్కొనే సమస్యల పట్ల అవగాహన కల్పించి సమస్యలు పరిష్కరించే వారని కొనియాడారు. న్యాయవాదులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఇప్పటికైనా 2019 ఎన్రోల్మెంట్ అయిన న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులు




ఇవ్వాలని, కార్పస్ ఫండ్ ను 5 వందల కోట్లకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.వి గౌడ్, సీనియర్ న్యాయవాదులు వి. దామోదర్ రెడ్డి, నాగారం అంజయ్య, ఎం.ఏ రహీం, గొట్టిపాముల బాబురావు లు పలు సమస్యలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పి. లింగారెడ్డి, కేశవరెడ్డి, నరసింహ యాదవ్, విద్యాసాగర్, గోద వెంకటేశ్వర్లు, ఎండి. నేహాల్, రేణుక, యం. చంద్రశేఖర్ రెడ్డి, బొడ్డు కిషన్ పాల్గొన్నారు.

## చేయూత పింఛన్‌దారుల మహాగర్జనను విజయవంతం చేయాలి

*ఆత్మకూరు(ఎం), జూలై 31 ప్రభాతవార్త:*

ఆగస్టు 13న హైదరాబాద్‌లో జరిగే చేయూత పెన్షన్ దారుల మహా గర్జనను విజయవతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ అన్నారు. బుధవారం ఆత్మకూరు(ఎం) పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేయూత పెన్షన్ దారుల సమస్యలపై చైతన్య మహాసభను ఏర్పాటు చేసి ఆ సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగులకు రూ.6 వేలు ఫించన్ ఇవ్వాలని, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులకు రూ.4 వేల ఫించన్ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఆగస్టు 13న హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో పెన్షన్ దారుల మహా గర్జనను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మందుల లింగ స్వామి మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి (విఎచ్పియస్)మండల నాయకులు యాస వెంకట్ రెడ్డి, వృద్ధుల సంఘం నాయకులు గట్టు రాములు మాదిగ, మధు సూదన్ రెడ్డి, గీత కార్మిక, నేత కార్మిక , వితంతువుల హక్కుల పోరాట సమితి నాయకులు లోడి శ్రీనివాస్ గౌడ్, పంజాల పెంటయ్య గౌడ్, మొగిలిపాక చంద్రయ్య, పంజాల యశోద, సున్నం సోమయ్య, శ్రీనివాస్ చారి, ఎలిమినేటి చంద్రయ్య, ఎలిమినేటి యాదయ్య, రాగిరు లింగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి భాధ్యత

*భువనగిరి రూరల్ జూలై 31 ప్రభాతవార్త*

:భారత రాజ్యాంగం కల్పించబడిన పౌర హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్, భువనగిరి డిప్యూటీ తహసీల్దార్ కళ్యాణ్ లు అన్నారు. గురువారం భువనగిరి మండలం అనాజీపురం గ్రామంలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. డా" బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రకారం కుల వివక్ష ఉండరాదని, కులమతాలకు అతీతంగా అందరూ కలిసి సమన్వయంతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రమాదేవి, సోషల్ వర్కర్ కొడారి వెంకటేష్, హెచ్ డబ్ల్యూ ఓ నాగ సైదులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి బట్టు స్వాతి, వార్డు సభ్యులు వెంకటేష్, గ్రామ హెల్పర్ ,గ్రామ ఆశా వర్కర్లు బోగ పుష్ప, మైలారం పద్మ, ఎం ఎల్ హెచ్ పి విజయ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

*బీబీనగర్, జూలై 31 ప్రభాత వార్త:*



పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్వీ భువనగిరి నియోజకవర్గం ఉపాధ్యక్షులు ఎం.డి మున్నా ప్రభుత్వాని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ కళాశాలలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న బడుగు, బలహీన వర్గాలకు చెందిన పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో అధిక ఫీజులను కట్టలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం చాలా బాధాకరమని, వెంటనే విద్యా శాఖ మంత్రి నియమించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలని ఎమ్మెల్యేకు వినతి

*భువనగిరి రూరల్ జూలై 31 ప్రభాతవార్త:*



భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం మున్సిపల్ కార్మికులు ఎమ్మెల్యేను కలిసి కార్మికుల వేతనాలను 26 వేలకు పెంచాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో గత 40 సరౌము నుండి పట్టణములోని 35 వార్డులలో మురికిని శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యం కోసం పట్టణాన్ని శుభ్రం చేస్తున్నామని, నిత్యావసర వస్తువుల రేట్లు అధికంగా పెరగడంతో చాలీచాలని జీతాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశం, రాంచందర్, రవి, బిక్షపతి, క్రాంతి కుమార్, రాణి, యాదగిరి, సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పీర్లకొట్టం పనులకు భూమీ పూజ

*: బొమ్మలరామారం జులై 31 ప్రభాతవార్త :*

బొమ్మలరామారం మండల కేంద్రంలో పీర్ల కొట్టం నిర్మాణ పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గురువారం భూమి పూజ చేశారు. ముందుగా పాత పీర్ల కొట్టం వద్ద పిరీలకు ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అద్దమడుగు రాజేష్ పైలెట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్రి భగవంతు రెడ్డిమాజీ ఉపసర్పంచ్ బేతాళ శ్రీనివాసులుమాజీ సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ మాజీ ఎంపీటీసీ మైలారం ఈదమ్మ యదయ్య. మర్రి కృష్ణారెడ్డి. చీర సత్యనారాయణ. రాజు నాయక్. నాగిరెడ్డి ప్రేమ్ కుమార్ రెడ్డి. జూపల్లి శ్రీకాంత్. సాదుల ప్రవీణ్. కార్యకర్తలు పాల్గొన్నారు.



# నూతన ఎక్సైజ్ పాలసీ విధానాన్ని అమలు చేయవద్దు: సత్యంగౌడ్

**చండూరు,31జూలై,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తేవాలనుకుంటున్న నూతన మద్యంపాలసీ విధానాన్ని విరమించుకోవాలని డిమాండ్‌చేస్తూ భారతీయ జనతాపార్టీ మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యంగౌడ్ ఆధ్వర్యంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ బెల్లంకొండ స్వాతికి వినతిపత్రం అందజేశారు.అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంరాష్ట్రంలో 2620మద్యం దుకాణాలకుగాను టెండర్ల పోటీతత్వాన్నిపెంచి సుమారు లక్ష 25వేల టెండర్లు వేయించి,2500 ఆదాయం వచ్చినట్టు ప్రకటించి,టెండర్లద్వారానే మద్యతరగతివారిని దోచుకుంటుందని,నాటి ప్రభుత్వానికి రెట్టింపు మోసంతో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల త్రాగుడు మూడింతలు చేసే ప్రయత్నంలో ఉన్నదన్నారు. తెలంగాణ



ఎక్సైజ్‌లో సమూల మార్పులు అంటూ తెలంగాణ ప్రజల ఆరోగ్యం పణంగా పెట్టి ఎక్సైజ్‌శాఖద్వారా ఆదాయమార్గం ఎంచుకుని ఆ డబ్బులనే కొన్ని సంక్షే పథకాలకు ఉపయోగించే విధానాన్ని బిజెపి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు.నేటి నూతన ఎక్సైజ్ పాలసీలో గ్రామానికి ఒక నూతన మద్యం దుకాణం,నగరానికి ఒక నూతన పబ్ మంజూరు చేస్తామంటూ బీర్లను స్థానికంగానే తయారు చేయిస్తానని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.ఇప్పటికే తెలంగాణలో విచ్చలవిడిగా మద్యంతో ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతుందని,నూతన ఎక్సైజ్ విధానంలో గ్రామానికో మద్యం దుకాణాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం బలవంతంగా గ్రామీణ వైన్సులు ఏర్పాటు చేసినట్లయితే భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో వాటిపై దాడి చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు భూతరాజు శ్రీహరి, అన్నెపర్తి యాదగిరి,బోడ ఆంజనేయులు,సామ వెంకట్‌రెడ్డి,మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సోమ శంకర్,ఉపాధ్యక్షుడు పల్లెగోని చంద్రమౌళి,చెనగాని శేఖర్,కోశాధికారి మంచుకొండ సాగర్,కారింగు రాజు,తదితరులు పాల్గొన్నారు.సాయినాథుని దర్శించుకున్న ఎమ్మెల్యేలు

# అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ,ఆయా లేక చిన్నారులకు ఇబ్బందులు

## చిన్నారుల భద్రతకై వెంటనే చర్యలు తీసుకోవాలి

**గట్టుప్పల్,31జూలై,ప్రభాతవార్త:** గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో ప్రహరీ గోడ లేకపోవడం,అలాగే ఆయా లేకపోవడంవల్ల అక్కడ చదువుకుంటున్న చిన్నారులు బహుళ సమస్యలు ఎదుర్కొంటున్నారు.ప్రహరీ గోడ లేకపోవడంం వలల గ్రామంలో తిరిగే పిచ్చికుక్కలు, పాములు,ఇతర జంతువులు అంగన్‌వాడీ ప్రాంగణంలోకి వెళ్లడం,పిల్లలను భయపెట్టడం జరుగుతోంది.అంతేకాకుండా బడి చుట్టుపక్కల భద్రతాలోపాలు ఏర్పడుతున్నాయి.ఆయా లేకపోడంతో పిల్లలకు తినిపించడం, శుభ్రత,



తదితర మౌలిక సేవల ఆచరణలో సరిగ్గా అమలు కావడంలేదు.ఇదేసమయంలో అంగన్వాడీ కేంద్రం చుట్టూ వ్యర్థాలు పేరుకుపోవడం,ప్రజలు వాహనాలు నిలిపే ప్రదేశంగా ఉపయోగించుకో వడంవల్ల పర్యావరణ నాశనం జరుగుతోంది.ఇది పిల్లల ఆరోగ్యాన్నికూడా హానికరంగా ప్రభావితం చేస్తోంది. అంతేకాకుండా చిన్నారులకు వాహనాల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని



తల్లిదండ్రులు ఆంధోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే ప్రహరీగోడ నిర్మాణం చేపట్టాలని,అంగన్వాడీకి ఆయాను నియమించాలని గ్రామస్తులు,తల్లిదండ్రులు అధికారులను కోరుతున్నారు.చిన్నారుల భద్రత,సంక్షేమం కోసం తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే బాలునాయక్

**కొండమల్లేపల్లి,31జూలై,ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని,ప్రజలకు కావాల్సిన అన్ని సౌకర్యాలను ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో కొలుముంతలపహాడ్ గ్రామపంచాయతీ పరిధిలోగల బాపూజీ నగర్‌లో నూతనంగా నిర్మించిన డ్రింకింగ్ వాటర్ పైప్‌లైన్‌ను ప్రారంభించారు.అనంతరం మండల కేంద్రంలో సాయికృపా ఫంక్షన్‌హాల్‌లో లబ్దిదారులకు రేషన్‌కార్డులు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజవర్గ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపడుతుందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో దేవరకొండ నియోజకవర్గాన్ని ఆదర్శ వం తమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా మన్నారు.ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాల లబ్ధిపొందాలంటే రేషన్‌కార్డు ప్రామాణికంఅని,కానీ గత పాలకులు పదేళ్లలో ఒక్క రేషన్‌కార్డు మంజూరు చేయకుండా,గత బిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజలను ఇబ్బందులు పెట్టిందని అన్నారు.ప్రజా



ప్రభుత్వంలో ఇచ్చిన మాటమేరకు రేషన్ కార్డులు ఇవ్వడమేకాకుండా రేషన్‌షాపులద్వారా సన్నబియ్యం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒకటొక్కటిగా అమలు చేస్తూ ప్రజాసంక్షేమం దిశగా పాలన సాగిస్తున్నామని తెలిపారు.గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు అంటూ ప్రజలకు మాయమాటలు చెప్పి చేతులుదులుపుకున్నారని,కానీ ఇచ్చిన మాట మేరకు మన ప్రజా ప్రభుత్వంలో అర్హులైనవారికి మొదటివిడతలో ఇండ్లు మంజూరు చేయడంతో ప్రజలు ఎక్కడికక్కడ ఇండ్ల నిర్మాణాలను చేపట్టారని,త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణారెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్,పిఏసిఎస్ చైర్మన్ డా.దూదిపాల



వేణుధర్‌రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ,మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి,పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్‌ఖాన్,తహసీల్దార్ నరేందర్, ఎంపిడివో బాలరాజురెడ్డి,డిప్యూటి తహసీల్దార్ ప్రశాంత్,ఆర్ఐలు శ్రీనివాస్,దయాకర్‌రెడ్డి, పంచాయతీ సెక్రటరీ డాకు నాయక్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు,మాజీ ఎంపిటిసి రాణి రాజు,మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు,పసునూరి యుగేందర్‌రెడ్డి,కుంభం శ్రీనివాస్ గౌడ్,గంధం సురేష్,ఎంఏ కైసర్‌ఖాన్,నీలం శ్రీనివాస్‌యాదవ్, కోట్ల జగదీష్‌పటేల్,కాంగ్రెస్‌పార్టీ మాజీ ఎంపిటిసిలు,సర్పంచులు,లబ్దిదారులు పాల్గొన్నారు.

# చోరీ చేసిన పాత ఇనుము ట్రాక్టర్ పట్టివేత

**మేళ్లచెరువు జూలై 31 ప్రభాతవార్త** మండలకేంద్రమైన మేళ్లచెరువు సమీపాన ఎర్రగట్టుతండా దారిలో గురువారం మఠంపల్లి సాగర్ సిమెంట్ పరిశ్రమకు చెందిన పాత ఇనుము ట్రాక్టర్‌ను దొంగిలించి అమ్మకం చేయుటకు దుకాణమునకు తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నామని, కేసు నమోదు చేశామని ఎస్ఐ పరమేష్ తెలిపారు. చోరీకి పాల్పడ్డ బాధ్యులు వానపట్ల మధు,హోసోజు దేవా,ఏసుమళ్ల మహేంద్ర,రాయకంటి ఫ్రాన్సిస్‌లను అదుపులోకి తీసుకున్నామని, పాత ఇనుము ట్రాక్టర్‌ను సీజ్ చే



శామని, కేసులు నమోదు చేశామని ఎస్ఐ వివరించారు




# సాయినాధుడ్ని సందర్శించిన ఎమ్మెల్యే



**చింతపల్లి,31జూలై,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శిరిడి సాయినాథుని దేవాలయాన్ని గురువారం దేవరకొండ, మిర్యాలగూడ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్,బత్తుల లక్ష్మారెడ్డిలు సందర్శించి, సాయినాథున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవాలయ కమిటీ సభ్యులు వారికి పూర్ణకుంభంతో స్వాగతంపలకగా,దేవాలయంలో సాయినాథుడిని దర్శించుకున్న వారు ప్రత్యేక పూజలతోపాటు గోశాలలో గోవులకు పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.హైద్రాబాద్– నాగార్జున సాగర్ రాష్ట్ర రహదారిపక్కనే ఉన్న సాయినాథుని దేవాలయం దినదినంగా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.దేవాలయ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం,జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి,మాజీ ఎంపిపి భవాని పవన్‌కుమార్,అంగిరేకుల గోవర్ధన్, మాజీ జెడ్పీటిసి హరినాయక్,మాస భాస్కర్,నరేందర్‌రావు,తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళుతున్న ఏపిఎంకు ఘన సన్మానం



**నాంపల్లి,31జూలై,ప్రభాతవార్త:** నాంపల్లి మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో గురువారం ఏపిఎం వినోద్‌కుమార్‌ను నాంపల్లి మండల సమాఖ్య అధ్యక్షురాలు జి.ఇందిర ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బదిలీపై వెళుతున్న ఏపిఎం వినోద్‌కుమార్‌ను శాలువాతో సన్మానించి,షీల్డ్‌ను అందజేశారు.అనంతరం ఇందిర మాట్లాడుతూ విధి నిర్వహణలో బాధ్యతతో మన్ననలు పొందడం అభినందనీయమని,ఉద్యోగరీత్యా బదిలీ చెందడం,గౌరవించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సిసిలు సత్యనారాయణ, నాగమ్మ,సత్యం,శ్రీశైలం,బేబీకి మమత,తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో వనమహోత్సవం

**చండూరు,31జూలై,ప్రభాతవార్త:** చండూరు మున్సిపాలిటీ పరిధిలో వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగడిపేటలోని 5వ వార్డు రాజీవ్‌కాలనీలో



వనమహోత్సవంలో భాగంగా మున్సిపల్ కమీషనర్ ఎల్.మల్లేశం వార్డు ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలోని ప్రతిఒక్కరూ రెండు చెట్లను నాటాలని,వాటి సంరక్షణ చూసుకోవాలని అన్నారు.మొక్కలు పెరిగి చెట్లు అయ్యేదాకా వాటిని కాపాడాలని అన్నారు. చెట్లను పెంచడంవల్ల వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్స్,ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్,మెప్మా సిబ్బంది,బిల్ కలెక్టర్,వార్డు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.అర్హత కలిగిన ప్రతి కుటుబానికి రేషన్‌కార్డులు జారీ చేస్తాం..

# కామ్రేడ్ పూనెం లింగన్న స్ఫూర్తితో ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

### సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ!!

**ప్రభాతవార్త నకిరేకల్ జూలై 31** సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, అజ్ఞాత దళ కమాండర్ కామ్రేడ్ పూనెం లింగన్న 6వ వర్ధంతి సందర్భంగా నకిరేకల్ కామ్రేడ్ యానాల మల్లారెడ్డి భవనంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో కామ్రేడ్ లింగన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు, ఈసందర్భంగా సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి అంబటి చిరంజీవి మాట్లాడుతూ గుండాల మండలం రోల్లగడ్డ అడవుల్లో కామ్రేడ్ లింగన్న ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత కిరాతకంగా చుట్టుముట్టి పట్టుకొని బూటకపు ఎన్కౌంటర్ పేరిట కాల్చి చంపారని అన్నారు. కామ్రేడ్ లింగన్న విప్లవోద్యమంలో అలుపెరుగని పోరాటాలు నిర్వహించి, పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించాడని తెలిపారు. లింగన్న కూడు, గూడు ,నీడ లేని పేదలని ఐక్యం చేసి, భూమి లేని పేదలకు భూమి పంచాడని, ఎన్నో గ్రామాలను నిర్మాణం చేశాడని, ఆ క్రమంలోనే దోపిడిదారులు పెట్టుబడిదారులపై



పోరాటం నేర్పాడని, పార్టీ నిబంధనలకు కట్టుబడి నిర్మాణం చేసి ప్రజలని ప్రతిఘటన పోరాటం వైపు మళ్ళించాడని, చంద్ర పుల్లారెడ్డి వారసత్వంతో ఆయన పోరాటం చేశాడని వారు అన్నారు. లింగన్నను పట్టుకొని పోలీసులు అరెస్టు చేసే అవకాశం ఉన్నప్పటికీ చిత్రహింసల గురిచేసి కాల్చి చంపారని అన్నారు. అడవి సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను కామ్రేడ్లింగన్న ప్రతిఘటించాడని హరితహారం పేరుతో పేదలు సాగు చేసు కుంటున్న భూములను లాక్కుంటున్న టిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించాడని అందుకే కామ్రేడ్ లింగన్న పై నాటి కెసిఆర్ ప్రభుత్వం కక్షగట్టి బూటకపు ఎన్కౌంటర్ పేరిట హత్య చేసిందని పేర్కొ న్నారు. నేడు బిజెపి ప్రభుత్వం కేంద్రంలో మూడవసారి అధికారం లోకి వచ్చి దేశ సంపదను లూటీ చేస్తుందని 3200 ఎకరాల అడవిని ఆదానికి కట్టబెట్టడం కోసం ఆపరేషన్ కగారు పేరుతో ఆది వాసీలను, నక్సలైట్లను అత్యంత క్రూరంగా హత్యలు చేస్తుందని పేర్కొన్నారు,ఇప్పటికే ప్రభుత్వ రంగాలను కార్పొరేట్ పరం చేశారని దుయ్యబట్టారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తూ, పేద ప్రజలపై నిత్యవసర ధరలు పెంచి పన్నుల భారం వేస్తుందని తెలిపారు. ఈ విధానాలపై లింగన్న అందించిన పోరాటస్ఫూర్తితో ప్రజల ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు బండారి వెంకన్న, పిట్టల అనిల్, దైద ఆనంద్ నాయకులు మహేష్ అంబటి యశ్వంత్ రాహుల్ ,నగేష్, రమేష్,మహేంద్ర భూపతి పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

*కట్టంగూర్, జులై 31, ప్రభాతవార్త,*

కట్టంగూర్ పట్టణ కేంద్రంలోని బి.యన్. గౌడ్ ఫంక్షన్ హాల్ నందు గురువారం ఈదులూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నకిరేకంటి నర్సింహా గౌడ్ కుమారుడితో మండల సీనియర్ నాయకుడు, మల్లారం గ్రామానికి చెందిన పెద్ది బాలనర్సింహా గౌడ్ సోదరుడి కుమార్తె వివాహ వేడుకకు నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నకరికల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహా, మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి,



పామనుగుండ్ల మాజీ సర్పంచ్ వడ్డే సైదిరెడ్డి, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, టిఆర్ఎస్ మండల నాయకులు పెద్ది బాల నరసింహ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు గాజుల బుచ్చమ్మ, ఎడ్ల పురుషోత్తం రెడ్డి, రెడ్డిపల్లి మనోహర్, మునుగోటి ఉత్తరయ్య, పోగుల అంజయ్య, గాజుల శ్రీనివాస్, చెరుకు నరసింహా, అంతటి నగేష్, అంతటి అంజయ్య పలువురు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుమానితులకు పోలీసుల పరీక్షలు

*డిండి, జులై 31, ప్రభాతవార్త,*



మండల కేంద్రంలోని గురువారం రోజున వేలిముద్రలు తీసే యంత్రం ద్వారా వెహికిల్ చెకింగ్ లో నేరస్తులను, అనుమానితులను గుర్తించి వారి వేలిముద్రల ద్వార వారిపై పాత దొంగతనం కేసులు నమోదయ్యాయా ఎక్కడైనా కేసులు నమోదు అయినట్లయితే ఫింగర్ ప్రింట్ మ్యాచ్ అవ్వడం ద్వారా నేరస్తులను గుర్తించవచ్చని ఎస్సై సిహెచ్ బాలకృష్ణ తెలిపారు. ఈ మేరకు ఎస్ఐ స్థానిక పోలీసులతో కలిసి పలువురికి పరీక్షలు నిర్వహించారు.

## పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులు ఇస్తాం

### మీనాక్షి నటరాజన్....!!

### నటరాజన్ కు కృతజ్ఞతలు తెలియజేసిన అలుగుబెల్లి....!!

**ప్రభాతవార్త కేతేపల్లి జూలై 31** గత పది సంవత్సరాల నుంచి పార్టీ కోసం కష్టపడిన కిసాన్ కాంగ్రెస్ కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ను క్యాంప్ ఆఫీసు లో కలసి పూల బొకేతో, శాలువా కప్పితో స్వాగతం పలికారు, కేతేపల్లి పత్రిక సమావేశంలో తెలియజేసిన



టిపిసిసి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్ రెడ్డి,కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి రైతుల పక్షాన పోరాటాలు, ధర్నాలు, రాస్తారోకోలు, సమావేశాలు నిర్వహించి, పోలీస్ కేసులై అరెస్ట్ అయిన కిసాన్ కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు రాష్ట్ర స్థాయిలో గాని, జిల్లా స్థాయిలో గాని, పార్టీ పదవుల్లో గాని, ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో గాని, సీనియార్టీని గుర్తించి సముచిత స్థానం కల్పిస్తామని మీనాక్షి నటరాజన్ తెలియజేశారు అని అన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు

*కట్టంగూర్, జూలై 31, ప్రభాతవార్త,*



కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం కట్టంగూర్ మండలంలోని గంగదేవిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు 50 మంది బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మ్యాజిక్ షో!

**ప్రభాతవార్త నకిరేకల్ జూలై 31** నకిరేకల్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనోముల గ్రామంలో ఫేమస్ మెజీషియన్ రామకృష్ణ మోటివేషనల్ మ్యాజిక్ షో నిర్వహించడం జరిగింది, ఈ కార్య క్రమానికి. లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ సెంటినిల్ సహకారం



అందించడం జరిగింది, విద్యార్థులు ఎంతో ఆసక్తిగా తిలకించి ప్రేరణను పొందారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ జోనల్ చైర్మన్ లయన్ రావిరాల అశోక్, అధ్యక్షుడు లయన్ కందాల ప్రేమ్ నాథ్ రెడ్డి. నోముజిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానో పాధ్యాయులు మిరియాల చల్మ రాజు, ఎస్. సుందరి , ఎంకవిత, టి జ్యోతి, జి.శ్రీనివాస చారి,బి వెంకటయ్య ఎం. చిన యాదగిరి, పిశంకర్. జె శైలజ.గోపి,పద్మ, శ్రావణి తదితరులుపాల్గొన్నారు.




# ప్రభాతవార్త ఎఫెక్ట్

## ఉపాధిహామీ సిబ్బందికి వేతనాలు విడుదల

**చిట్యాల రూరల్, జులై 31, ప్రభాతవార్త :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న సిబ్బంది, ఉద్యోగులకు మూడు నెలల వేతనాలు విడుదలయ్యాయి. ఉపాధిహామీ సిబ్బంది, ఉద్యోగులకు గత మూడు నెలలుగా వేతనాలు అందకపోవడంతో ఈనెల 24న వార్త దినపత్రికలో ఉపాధి చూపే వారికి వేతనం రాక నిరాశ అనే శీర్షికతో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. దీనికి ఉన్నతాధికారులు స్పందించి పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలను మంగళవారం రాత్రి సిబ్బంది, ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు.


ఉపాధి చూపేవారికి వేతనం రాక
నిరాశ
ఉపాధిహామీ ఉద్యోగులు, సిబ్బందికి మూడు నెలలుగా అందని జీతభత్యాలు
అప్పుల పాలవుతున్న ఉపాధి హామీ సిబ్బంది
భారంగా మారిన కుటుంబ పోషణ

## మాజీ జెడ్పిటిసి బలరాం తండ్రికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి ఘన నివాళులు



**కట్టంగూర్, జులై 31, ప్రభాతవార్త,** కట్టంగూర్ మండలంలోని ముత్యాలమ్మగూడెం గ్రామంలో మాజీ జెడ్పీటీసీ తరాల బలరామ్ తండ్రి తరాల పరమానందం దశదినకర్మలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేతేపల్లి మాజీ ఎంపీపీ బడుగుల శ్రీనివాస్ యాదవ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, పామనుగుండ్ల మాజీ సర్పంచ్ వడ్డే సైదిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, ఎడ్ల పురుషోత్తం రెడ్డి, గుండాల శ్రీను, గాదెపాక కన్నయ్య మండలంలోని పలువురు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు.

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పేద వర్గాలకు అన్యాయం

**పెద్దవూర జూలై 31, ప్రభాతవార్త** మండల పరిధిలోని పర్వేదుల గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమా వేశం మండల పార్టీ అధ్యక్షుడు



జటావత్ రవి నాయక్, ఎంపీపీ సలహాదారుడు చెన్ను సుందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం అంటూ ఇందిరమ్మ పరిపాలనంటూ ఇందిరమ్మ ఇండ్లలో పేద వర్గాలకు అవకాశం కల్పించకుండా తమ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇస్తున్న వైనం ప్రజలందరూ గుర్తిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ నీ బొంద పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. రైతుబంధు రుణమాఫీ ఇస్తానని ఎగబెట్టిన వితంతు,వృద్ధులకు ఇస్తున్న పెన్షన్ ఇవ్వకుండా కేవలం కేసీఆర్ ఇస్తున్న 2000 మాత్రమే ఇచ్చుకుంటూ మాది గొప్ప ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటుదన్నారు. ఈ కార్య క్రమంలో అధికార ప్రతినిధి పొదిల శ్రీనివాస్, పెద్దవూర యూత్ అధ్యక్షులు, తుంగతుర్తి సర్పంచ్ మెండే సైదులు యాదవ్, మాజీ సర్పంచ్ దుబ్బ రవి, మాజీ ఉపసర్పంచ్ రామావత్ బాబు నాయక్, గోరేటి బిక్షం, రామావత్ రూపుసింగ్ నాగరాజు, మహేష్ రాజశేఖర్, శ్రీను, వెంకటయ్య, అఖిల్,మధు, డాన్ శీను, శంకర్, వెంకన్న, విష్ణు తదితరులు పాల్గొన్నారు

# నల్గొండ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల రాష్ట్రానికే ఆదర్శం కావాలి

**200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నల్గొండ ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి ఆగస్టు 4 న భూమి పూజ**

**అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో పాఠశాల నిర్మాణం**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**.నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త జూలై 3**నల్గొండ జిల్లా కేంద్రంలోని జివి గూడెం వద్ద 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి ఈ నెల 4 న భూమి పూజ నిర్వహించ నున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. నల్గొండ రెసిడెన్షియల్ పాఠశాలను రాష్ట్రానికే ఆదర్శంగా ఉండేలా నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ ను ఆయన ఆదేశించారు.గురువారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నమూనా,నిర్మాణ పనుల పై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి సమీక్షించారు. 5 లక్షల 58 వేల అడు గుల విస్తీర్ణంలో నిర్మించ న్న ఈ పాఠశాలలో 9 వసతి గృహాలు, సిబ్బంది క్వార్టర్స్, 3000 మందికి ఒకేసారి భోజనాన్ని వండేలా వంటగది, 1280 మంది ఒకేసారి భోజనం చేసే విధంగా డైనింగ్ హాల్ వంటి వాటితో నిర్మాణాన్ని చేపట్టనున్నారు. అంతేకాక వాలీబాల్, సెటిల్, ఫుట్బాల్ తదితర కోర్టుల నిర్మాణంతో పాటు, ఓపెన్ఎయిర్ థియేటర్, ల్యాబులు, లైబ్రరీ స్టాఫ్ రూములు, క్వార్టర్స్ ను నిర్మించనున్నారు. ఈ విషయా లన్నింటినీ టి జి ఈ డబ్ల్యు ఎం ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర మంత్రికి ,జిల్లా కలెక్టర్ కు వివరించారు. 22 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న నల్గొండ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలో అన్ని సౌకర్యాలతో ,హంగులతో కూడుకొని ఉండాలని మంత్రి తెలిపారు. 4 వ తేదీన నిర్వహించనున్న భూమి పూజ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పాఠశాల మొత్తానికి విద్యుత్ సరఫరా చేసే విధంగా సోలార్ ప్యానళ్ళు ఏర్పాటు చేయాలని, పాఠశాల నిర్మాణానికి అవసరమైన ఇసుక, స్టీల్, సిమెంటు అన్ని ముందే సమకూర్చుకోవాలని ఇంజనీరింగ్ అధికారులు ,కాంట్రాక్టర్ ను ఆయన ఆదేశించారు. భవన నిర్మాణాలలో ఏవైనా మార్పులు, చేర్పులు ఉన్నట్లయితే ముందే తమ దృష్టికి తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కోరారు .పనులు మొదలుపెట్టిన తర్వాత ఎట్టి పరిస్థితులలో ఆపకుండా నిరంతరం పనులను కొనసాగించి సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి అప్పగించాలని చెప్పారు. పాఠశాల పూర్తి నాణ్యతతో ఉండాలని ,పాఠశాల ఆవరణలో ఎక్కడ వర్షం నీరు, ఇతర నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు . బోధనేతర సిబ్బందికి ముందుగా వసతి సౌకర్యం కల్పించేలా ఉండాలని, ఒక్కసారి విద్యార్థి పాఠశాలలో అడుగుపెట్టిన తర్వాత మళ్లీ బయటికి వెళ్లకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, టీజీ ఈ డబ్ల్యు ఐడిసి డిప్యూటీ ఇంజనీర్ శైలజ, తదితరులు ఈ. సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# కామ్రేడ్ పూనెం లింగన్న స్ఫూర్తితో ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

*నల్లగొండ ప్రభాత వార్త జూలై 31 :*
కామ్రేడ్ పూనం లింగన్న స్ఫూర్తితో ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా ఉద్యమిద్దామని సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ అన్నారు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, అజ్ఞాత దళ కమాండర్ కామ్రేడ్ పూనెం లింగన్న 6వ వర్ధంతి సందర్భంగా నల్లగొండ పట్టణంలోని శ్రామిక భవన్ సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యం లో కామ్రేడ్ లింగన్న చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గుండాల మండలం రోల్లగడ్డ అడవుల్లో కామ్రేడ్ లింగన్న ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత కిరాతకంగా చుట్టుముట్టి పట్టుకొని బూటకపు ఎన్కౌంటర్ పేరిట కాల్చి చంపారని అన్నారు. కామ్రేడ్ లింగన్న విప్లవోద్యమంలో అలుపెరుగని పోరాటాలు నిర్వహించి, పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించాడని తెలిపారు. లింగన్న కూడు, గూడు ,నీడ లేని పేదలని ఐక్యం చేసి, భూమి లేని పేదలకు భూమి పంచాడని, ఎన్నో గ్రామాలను నిర్మాణం చేశాడని, ఆ క్రమంలోనే దోపిడి దారులు పెట్టుబడిదారులపై పోరాటం నేర్పాడని, పార్టీ నిబంధనలకు కట్టుబడి నిర్మాణం చేసి ప్రజలని ప్రతిఘటన పోరాటం వైపు మళ్ళించాడని, చంద్ర పుల్లారెడ్డి వార సత్వంతో ఆయన పోరాటం చేశాడని వారు అన్నారు. లింగన్నను పట్టుకొని పోలీసులు అరెస్టు చేసే అవకాశం ఉన్నప్పటికీ చిత్రహింసల గురిచేసి కాల్చి చంపారని అన్నారు. అడవి సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను కామ్రేడ్ లింగన్న ప్రతిఘటించాడని హరితహారం పేరుతో పేదలు సాగు చేసుకుంటున్న భూములను లాక్కుంటున్న టిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను ప్రతి ఘటించాడని అందుకే కామ్రేడ్ లింగన్న పై నాటి కెసిఆర్ ప్రభుత్వం కక్షగట్టి బూటకపు ఎన్కౌంటర్ పేరిట హత్య చేసిందని పేర్కొ న్నారు. నేడు బిజెపి ప్రభుత్వం కేంద్రంలో మూడవసారి అధికారం లోకి వచ్చి దేశ సంపదను లూటీ చేస్తుందని, 3200 ఎకరాల అడవిని ఆదానికి కట్టబెట్టడం కోసం ఆపరేషన్ కగార్ పేరుతో ఆది వాసీలను, నక్సలైట్లను అత్యంత క్రూరంగా హత్యలు చేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వ రంగాలను కార్పొరేట్ పరం చేశారని దుయ్య బట్టారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తూ, పేద ప్రజలపై నిత్యవసర ధరలు పెంచి పన్నుల భారం వేస్తుందని తెలిపారు. ఈ విధానాలపై లింగన్న అందించిన పోరాట స్ఫూర్తితో ప్రజల ఉద్య మించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు బొమ్మిడి నగేష్, బిరెడ్డి సత్తిరెడ్డి, ఐ ఎఫ్ టి యు నాయకులు రావుల వీరేశ్,కత్తుల చంద్రశేఖర్, కల్లూరి అయోధ్య, బొమ్మ పాల అశోక్, తాలూక వెంకన్న, మందడి శేఖర్ రెడ్డి, ఆశోద, వెంకన్న, స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నేర దర్యాప్తులో కచ్చితమైన ఫలితాలు..

**జిల్లా క్లూస్ టీమ్ కి కేటాయించిన నూతన మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర**

**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 31 :** సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నేర దర్యాప్తులో ఖచ్చితమైన ఫలితాలు సాధించవచ్చని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. జిల్లా క్లూస్ టీమ్ కి కేటాయించిన నూతన మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని జిల్లా ఎస్పీ గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రారంభించి మాట్లాడారూ. ఇక నుంచి నేరం జరిగిన ప్రదేశానికి క్లూస్ టీం త్వరితగతిన చేరుకొని,నేర నమూనాలను సేకరించుటకు నూతన సాంకేతిక టెక్నాలజీతో డి.ఎన్.ఎ.శాంపిల్ కలెక్షన్ కిట్, రక్త నమూనా మరియు సేమన్ కలెక్షన్ కిట్, నార్కోటిక్ డిటెక్షన్ కిట్, పేలుడు పదార్థాల డిటెక్షన్ కిట్, ఎల్.ఈ.డీ. సెర్చ్ లైట్, గ్యాస్ డిటెక్టర్, నేర ఆధారాలను భద్ర పరచి ఫోరెన్సిక్ సేఫ్ డ్రాయింగ్ క్యాబినెట్ లాంటి అన్ని సదుపాయాలు ఈ వాహనంలో కలిగి ఉంటాయని అన్నారు. ఎప్పుడైన హత్యలు,మానభంగాలు, అనుమానస్పద మరణాలు, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, దొంగతనాలు జరిగినప్పుడు ఈ పరికరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుంటూ నేర దర్యాప్తు విషయంలో కచ్చితమైన ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. అన్ని సదుపాయాలు ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనం లో ఉండడం వలన నేర పరిశోధన సులభతరం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్ ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు డిసిఆర్బి సీఐ శ్రీను నాయక్,ఆర్.ఐ లు సూరప్ప నాయుడు, సంతోష్, నరసింహ, క్లూస్ టీమ్ ఇంచార్జి ఎస్.ఐ శివ, సిబ్బంది పాల్గొన్నారు.






# భవిష్యత్తు తరాల కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

.. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 31:** భవిష్యత్తు తరాల బాగును దృష్టిలో ఉంచుకొని వనమహోత్సవం కింద ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని నల్గొండ ఆర్డీవో కార్యా లయంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు, వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు మొక్కలు నాటడం తప్పనిసరి అని, రానున్న తరాలు కాలుష్యం బారిన పడకుండా ఉండేందుకు చెట్లే ఆధారమని, అందువల్ల ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని చెప్పారు. వనమహోత్సవం కింద జిల్లాకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని తప్పని సరిగా పూర్తి చేయాలని, ప్రత్యేకించి ఆయా శాఖలు వాటి కేటాయించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. వర్షాకాలం పూర్తయ్యేలోపే మొక్కలు నాటడం పూర్తిచేయాలని, ఇందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని చెప్పారు. అనంతరం మంత్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నల్గొండ మండలం, వెలుగు పల్లి గ్రామానికి చెందిన రిషికేశ్ పిడుగుపాటుకు మరణించగా వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రెండు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ , నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, తదితరులు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర

**పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు కాలం నారాయణరెడ్డి**

**జూలై 31 ప్రభాతవార్త తిప్పర్తి** అన్ని వృత్తులలోకెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది అని పి ఆర్ టి యు నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కాలం నారాయణరెడ్డి పేర్కొన్నారు ఈరోజు తిప్పర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిప్పర్తి ప్రధానోపాధ్యాయుడు పానుగోతు నరసింహ నాయక్ గారి అధ్యక్షతన ఏర్పాటుచేసిన పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మరియు జిల్లా బయో సైన్స్ ఫోరం అధ్యక్షుడు చిటుప్రోలు సదానందం గారి పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని పి ఆర్ టి యు సంఘపక్షాన వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి మాట్లాడుతూ సదానందం గారు పాఠశాలల అభివృద్ధి కోసం మరియు పిఆర్టియు సంఘం బలోపేతం కోసం చాలా కృషి చేశారని వారి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పి ఆర్ టి యు జిల్లా మాజీ అధ్యక్షులు సుంకరి బిక్షం గౌడ్ గారు మాట్లాడుతూ సదానందం గారు గత 35 సంవత్సరాలుగా పనిచేసిన ప్రతి పాఠశాలను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నల్లగొండ జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు కత్తుల అరుంధతి కత్తుల రవీందర్ మరియు పలువురు మండల విద్యాధికారులు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎం సుశీల అరుణ శ్రీ వెంకటమ్మ మోహన్ రావు మరియు పి ఆర్ టి యు జిల్లా గౌరవ అధ్యక్షులు సత్తయ్య గారు మండల శాఖ అధ్యక్షులు నామిరెడ్డి మహేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి గుర్రం రవి , పాఠశాల ఉపాధ్యాయులు బిక్షపతి ,శ్రీనివాస్ , దామోదర్ రెడ్డి జ్యోతి ,హేమీమా ,వివిధ మండలాల ఉపాధ్యాయులు తిప్పర్తి మండలంలోని పలు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సమన్వయంతో సంఘాన్ని అభివృద్ధి చేసుకోవాలి

**కోదాడ , జులై 31, ప్రభాతవార్త:**
ది కోదాడ కాన్వాసింగ్ అసోసియేషన్ నూతన కమిటీ సమన్వయంతో పనిచేసి సంఘాన్ని అభివృద్ధి చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు పేర్కొన్నారు. గురువారం పట్టణంలో జరిగిన నూతన కమిటీ ప్రమాణస్వీకారంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో అసోసియేషన్ అభివృద్ధికి, సభ్యులకు, గుమస్తాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. సంఘ సభ్యులు అందరూ కలిసి ఎటువంటి ఎన్నికలు లేకుండా ఇతరులకు ఆదర్శంగా నిలిచే విధంగా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం అసోసియేషన్ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం గుమస్తాల సంఘం కార్యవర్గాన్నీ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒరుగంటి ప్రభాకర్, వెంపటి వెంకటేశ్వరరావు, వెంపటి మధుసూదన్, ఒరుగంటి పురుషోత్తం, చల్ల ప్రకాష్, పర్వతాలు, అలీ భాయ్, రఘు, సాయి, వీరయ్య, గరినే శ్రీధర్, తూనం కృష్ణ, రామినేని శ్రీనివాసరావు, యలమందల నరసయ్య, కనగాల నాగేశ్వరరావు, ఆవుల రామారావు, తోట శ్రీను, పైడిమర్రి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్సిసి ద్వారా మంచి భవిష్యత్తు ఏర్పరచుకోవాలి



**ఆలేరు జులై 31 ప్రభాతవార్త**
ఎన్సిసి ద్వారా మంచి భవిష్యత్తు ఏర్పరచుకోవాలని డిఇఓ సత్యనారాయణ ఎన్సిసి క్యాడేట్లకు సూచించారు. గురువారం ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్సిసి విభాగాన్ని పరిశీలించి, సంతృప్తి వ్యక్తపరిచారు. ఎన్సిసి ద్వారా విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థులు దీనిని సద్వినియోగపరుచుకోవాలని అన్నారు. జిల్లాలోని మిగతా పాఠశాలలో కూడా ఎన్సిసి యూనిట్ ను ఏర్పాటు చేసే ప్రయత్నమ చేయాలని అన్నారు. నావంతుగా అలాంటి ప్రయత్నాలు సాగిస్తున్నానని అన్నారు. అనంతరం ఎన్సిసి క్యాడేట్లకు నూతన యూనిఫామ్స్ ని అందజేశారు. ఎన్సిసిని జిల్లాలోని మిగతా పాఠశాలలో ఏ విధంగా యూనిట్స్ ఏ విధంగా ఏర్పరచాలో చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మి శ్రీ, ప్రధానోపాధ్యాయురాలు మంజుల, ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్, స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పసుపులేటి నరేంద్ర స్వామి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ముత్యాలమ్మ వేడుకలు

**మునగాల జులై 31 ప్రభాతవార్త**



ముత్యాలమ్మ వేడుకల్లో పురస్కరించుకొని మునగాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం ముత్యాలమ్మ గుడి వద్ద భక్తులు మొక్కులు తీర్చుకునేందుకు బోనాలతో కదిలి వెళ్లడం జరిగింది. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి పంటలు సమృద్ధిగా పండాలని కాలం పంటలకు అనుకూలంగా ఉండాలని కోరుకున్నారు. ముత్యాలమ్మ గుడి వద్ద పొంగలి సమర్పించి కొబ్బరికాయలు కొడుతూ మొక్కులు తీర్చుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిఐ ఆకస్మిక తనిఖీలు

**మఠంపల్లి. జులై 31 ప్రభాతవార్త:**



ఇటీవలసూర్యాపేట జిల్లాలో జరుగుతున్నటు వంటి దొంగతనాలను ఉద్దేశించి తెలంగాణ పోలీస్ ప్రవేశపెట్టిన బయోమెట్రిక్ ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా దొంగలను పాత నేరస్తులను ,సస్పెక్ట్లను గుర్తించవచ్చు. గురువారం సిఐ జి చరమందరాజు ఆధ్వర్యంలో పోలీసులు మండల కేంద్రం లోని వివిధ సిమెంట్ పరిశ్రమలలోఇతర రాష్ట్రాల నుంచి లేబర్ పని నిమిత్తం గుంపులు గుంపులుగా వచ్చి కాంట్రాక్టు పనులు చేసుకుంటూ ఉండేవారిని వివరాలు సేకరించి వారిని బయోమెట్రిక్ ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా అందర్నీ తనిఖీ చేసి దొంగతనాలు,పోలీసుల సాంకేతిక పరిజ్ఞానం గురించి అవేర్నెస్ ప్రోగ్రాం మఠంపల్లి అంబేద్కర్ సెంటర్లో నర్వహించారు ఈ కార్యక్రమంలో మఠంపల్లి మండల ప్రజలు పోలీస్ సిబ్బంది విజయ్, మహమ్మద్ ,లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నరసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి. జులై 31 ప్రభాతవార్త:**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ శ్రీమన్నరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి శ్రీ చెంచులక్ష్మి శ్రీ సమేత శ్రీ లక్ష్మీ శ్రీమన్నరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ శ్రీమన్నరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా అంజలిలో బోనాల పండుగ



**నేరేడుచర్ల జూలై 31 ప్రభాతవార్త**
తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాన్ని ప్రతిబింబించే విధంగాశ్రావణమాస బోనాల పండుగను గురువారం నేరేడుచర్ల లోని శ్రీ అంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో బోనాల పండుగ జరుపుకున్నారు, ఈ సందర్భంగా విద్యార్థినిలు సంప్రదాయ సిద్ధంగా బోనాన్ని అలంకరించి తలపైఎత్తుకొని పట్టణ పురవీధుల్లో డప్పు వాయిద్యాలతో ఉత్సాహంగా ఉల్లాసంగా నృత్యాలు చేసుకుంటూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం పాఠశాలలో అమ్మవారికి బోనాలు సమర్పించి పూజలు నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఆటపాటలతో నృత్యాలు అలరించాయి, విద్యార్థుల బోనాల ప్రదర్శనను పరిసర ప్రాంత ప్రజలు తల్లిదండ్రులు తిలకించారు, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అలక సైదిరెడ్డి ఉపాధ్యాయులు షేక్ యాకూబ్ జానకి రాములు నాగ ప్రసాద్ వీరాంజనేయులు ఆదినారాయణ జనార్ధన్ నాగరాజు రవీందర్ రెడ్డి నగేష్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యునిగా లింగం ఎన్నిక

**రాజాపేట, జులై 31 ప్రభాతవార్త**



సిపిఐ పార్టీ యాదాద్రిభువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యునిగా రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం, కౌన్సిల్ సభ్యులుగా మూల పోచయ్య లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం వివరాలు చెబుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన సిపిఐ పార్టీ జిల్లా నాలుగవ మహాసభలో చిగుళ్ల లింగం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా లింగం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పోటీ చేసిన అన్ని స్థానాల్లో గెలిచేలా కృషి చేస్తానని వెల్లడించారు. ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు సహకరించిన సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, సిపిఐ పార్టీ నాయకులకు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోదా శ్రీరాములు లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## మృతుని కుటుంబానికి భాస్కర్ సాయం.



**రాజాపేట, జూలై 31 ప్రభాతవార్త**
రాజపేట మండలం కుర్రారం గ్రామంలో కోడూరి భాస్కర్ అనారోగ్యంతో మృతి చెందగా గురువారం కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు బొడ్డు భాస్కర్ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో రాగుల కిష్టయ్య, జూకంటి బాలయ్య, మేడి శ్రీనివాసులు, రాగుల రాములు, ఎర్రగుంట కిషన్, వల్లూరి మహేందర్, సోలిపురం గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న రాంజీ నాయక్

**రాజాపేట జూలై 31 ప్రభాతవార్త**
పుట్టగూడెం గ్రామానికి చెందిన యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలోత్ రాంజీ నాయక్ పాల్గొని మాట్లాడారు. సామ్రాట్ భవనం లో నగరభేరి లంబాడి హక్కుల పోరాట సమితి జనరల్ బాడీ సమావేశనికి యాదాద్రి భువనగిరి జిల్లా ఎల్ హెచ్ పి హెచ్ నాయకులు.. అధిక సంఖ్యలో హాజరయ్యార.ఎల్ హెచ్ పి హెచ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంజీ నాయక్ చౌహన్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక ఎలక్షన్లు ముందు తండా గ్రామపంచాయతీలను రెవిన్యూ గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలని ఎస్టీలు సాగు చేస్తున్న లావాని సీలింగ్ పోడు భూములను శాశ్వతంగా పూర్తి హక్కులతో చట్టం చేసి పట్టాలు ఇవ్వాలని ఎస్సీ ఎస్టీ ప్రైడ్ ఇండస్ట్రియల్ కామర్స్ పథకం ద్వారా గిరిజన సోదరులకు నిలిపివేసిన సబ్సిడీని వెంటనే విడుదల చేయాలి అని కోరారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ శ్రీను నాయక్ చందు నాయక్ మహేందర్ నాయక్ వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## విధుల పట్ల నిరక్ష్యం వహిస్తున్న సింగారం విపియం

**రాజాపేట జూలై 31 ప్రభాతవార్త**
రాజపేట మండలం సింగారం విపిఎం పెన్షన్ దారుల తో అసహనం వ్యక్తం చేస్తున్నారని, దీంతో ఒక వృద్ధురాలు కూడా మరణించిందని గ్రామస్తులు ఆరోపించారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ మధ్యాహ్నం ఒంటిగంట వరకు పెన్షన్లు ఇస్తుందని ఎక్కువ సమయం ఫోన్లో మాట్లాడేందుకే కేటాయిస్తుందని పెన్షన్ దారుల పట్ల అసహనం వ్యక్తం చేస్తుందని ఆవేదన చెందారు ఈ విషయంపై సదరు విపియం ధనలక్ష్మిని వివరణ కోరగా అలాంటిదేమీ లేదని తన విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ పెన్షన్ దారులందరికి సాయంత్రం వరకు పెన్షన్ చెల్లిస్తున్నట్లు చెప్పారు

## రక్తదానంతో ఆపదలోని వారికి ప్రాణదానం

**హుజూర్‌నగర్‌టౌన్ జూలై 31 ప్రభాతవార్త**
ఆపద, అవసరం ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారాలని జన చైతన్య ట్రస్ట్ సభ్యులు పారా సాయి, పిల్లి శివశంకర్‌లు అన్నారు. గురువా రం పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో నేరేడుచర్లకు చెందిన నకిరెకంటి ప్రసాద్ అనే వ్యక్తికి శస్త్రచికిత్స కోసం 2 యూనిట్ల ఎ నెగిటివ్ రక్తం అవసరం కాగా తమ ట్రస్ట్‌ను సంప్రదించగా డోనర్లు అనిల్, రాజులతో మాట్లాడి రక్తదానం అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు దగ్గుపాటి రమేష్, కాశీ విశ్వనాథ్, కె.. సాయి, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ దారుల సన్నాహ క సమావేశాన్ని విజయవంతం చేయాలి

మిర్యాలగూడ. జులై 31 ప్రభాతవార్త:

వివిధ కేటగిరీల కింద అర్హులైన వారందరికీ చేయూత పెన్షన్లు అందించడంతో పాటు, ప్రస్తుత పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని కోరుతూ ఈనెల 1న మిర్యాలగూడలో జరగనున్న పెన్షన్ దారుల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి( వీహెచ్పీఎస్ )రాష్ట్ర అధ్యక్షులు ఎండి అహ్మద్ ఖాన్ అన్నారు. గురువారం స్థానికంగా ఈ మేరకు నిర్వహించిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు దైద సత్యం పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వివిధ కేటగిరిల చేయూత పెన్షన్ల పెంచాలన్న డిమాండ్ మేరకు శ్రీ ఫంక్షన్ లో నిర్వహించిన సన్నాక సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతున్నందున పెన్షన్దారులందరూ అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు.



కార్యక్రమంలో సైదులు, మదన్ నాయక్, పాల్వాయి సుధాకర్, కలీం, మాధవరెడ్డి,నర్సింహా, అప్సర్, శీను, విజయ్, కాశీం, శ్రీనివాసు, సైదులు, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

# సమాజ సేవకు పాటుపడాలి

మిర్యాలగూడ,జులై 31 ప్రభాతవార్త:

ఉద్యోగ విరమణ తర్వాత మిగిలిన జీవితం సమాజసేవకు పాటుపడాలన్నారు బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు వై.వి.గిరి లు అన్నారు. గురువారం విద్యుత్ డివిజన్ కార్యాలయంలో లైన్ మెన్ గా పగిడి పుల్లయ్య, వెంకటమ్మ దంపతులను ఘనంగా సన్మానించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థలో విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన అనుభవాన్ని, సేవల్ని ఉద్యోగస్తులకు అందించి సహకరించాలన్నారు. మిగిలిన జీవితాన్ని సంతోషంగా గడుపుతూ సామాజిక సేవలో కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమం లో డిఇ ఎం. శ్రీనివాస చారి, ఏడిఈ కోడిరెక్క రవికుమార్, రెవిన్యూ అధికారి శ్రీనివాసరావు, టూ టౌన్



ఎఇ రవీందర్ రెడ్డి,బచ్చు రామచందర్, రాచకొండ వెంకన్న, చంద్రశేఖర్, గంజి పాండురంగ, హరికిషన్.కొండల్, పుల్లయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బొల్లి గోర్ల నర్సయ్యకు ఘన నివాళి

త్రిపురారం. ప్రభాతవార్త.

మండలంలోని అల్వాల్ పాడు గ్రామానికి చెందిన యాదవ సంఘం సీనియర్ నాయకులు బొల్లి గోర్ల నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం జరిగిన ఆయన దశదినకర్మలో రాష్ట్ర మాజీ ట్రై కార్ చైర్మన్ ఇస్లావత్ రాం చందర్ నాయక్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ సంఘం ఆధ్వర్యంలో గ్రామం తో పాటు పరిసర గ్రామాల యాదవులను సంఘటితపరిచి వారి హక్కుల కోసం పోరాడాడన్నారు. ఆయన మృతి తీరనిదని, ఆయన లేని లోటు పూడ్చ లేకున్నా ఆయన ఆశయ సాధనకు కృషి చేయటమే ఆయనకు ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ సర్పంచ్ చెవుల రామయ్య యాదవ్, బారాస మైనార్టీ అధ్యక్షులు షేక్ దస్తగిరి, సంఘ నాయకులు మట్టయ్య, చంద్రయ్య, సైదులు, బిక్షం తదితరులున్నారు.

# బలవర్ధకమైన ఆహారంతోనే క్షయ నయం

. త్రిపురారం. ప్రభాతవార్త:

క్షయ వ్యాధిగ్రస్తులు వ్యాధి నివారణకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న మందుల కోర్స్ తో పాటు పోషక విలువలతో కూడిన బలవర్ధక మైన ఆహారాన్ని తీసుకుంటేనే వ్యాధిని నయమవు తుందని మండల వైద్యాధికారి డాక్టర్ మాలోత్ సంజయ్ అన్నారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటువ్యాధి అయిన క్షయను ఇతరులకు సంక్రమించకుండా తగు జాగ్రత్తలు తీసుకొని దానిని తగ్గించేందుకు అవగాహనతో కూడిన అప్రమత్తత అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి నోడల్ అధికారి పుట్ట గోపాల్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ లెల్లెందుల నళి నీకాంత్, లీలావతి తదితరులున్నారు

# చెరువు కట్ట పది లక్షలు మంజూరైన చెట్లు తీయని వైనం

తిరుమలగిరి జూలై 31 ప్రభాతవార్త

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చెరువు మరమ్మతు కోసం మున్సిపాలిటీ నుండి 10 లక్షల రూపాయలు మంజూరు చేశారని రెండో వార్డు మాజీ కౌన్సిలర్ చిరుబోయిన హనుమంతు అన్నారు గురువారంనాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ కట్టకు ఉన్న ఇరువైపులా చెట్లను తొలగించి రైతులకు కట్టపై నుండి వెళ్లడానికి రోడ్డు ఏర్పాటు చేయాలని మున్సిపాలిటీలో తీర్మానం చేశారు సంవత్సరం పూర్తి అయినప్పటికీ ఇప్పటివరకు చెట్లు తీయకపోగా అలానే వదిలేశారని ఆయన అన్నారు ఇదే కాకుండా ఒక సైడు ఇక్కడ ఒక బొగ్గుబట్టి వ్యక్తి జెసిబి తో చెట్లు అన్ని తీసుకొని కట్టెలు తీసుకొని పోయినప్పటికీ అదే బిల్లు మేమే తీశామని వాళ్లు బిల్లులు డ్రా చేసుకొని తీసుకున్నారని ఆయన ఆరోపించారు ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా అధికారులను కోరారు

# తిరుమలగిరి ఎంపీపీ ఎస్ పాఠశాలకు ఎల్ఈడి టీవీ బహుకరణ

తిరుమలగిరి జూలై 31 ప్రభాతవార్త



తిరుమలగిరి వాస్తవ్యులు కీ శే సంకేపల్లి రాంకుమార్ రెడ్డి విజయా రెడ్డి కుమార్తె కీర్తిశేషులు డాక్టర్ సంకేపల్లి ఈషారెడ్డి స్మారకార్థం గురువారం నాడు ఎంపీపీ ఎస్ తిరుమలగిరి పాఠశాలకి డిజిటల్ తరగతి నిర్వహణ కొరకు ర్బి 25,000 వ్యయంతో 43 ఇంచుల సంసాంగ్ ఆండ్రాయిడ్ ఫుల్ హెచ్ డి టీవీ ని అందించారు ఇది ముఖ్యంగా ప్రీ ప్రైమరీ విద్యార్థులకి బోధనలో ఉపయోగ పడుతుందని వారు తెలిపారు ౦ ఈ మాసం ప్రారంభంలో ఎల్కేజీ తరగతి గదిలో ఒక డిజిటల్ టీవీ ని బిగించడం జరిగిందని ప్రస్తుతం విజయా రెడ్డి ఇచ్చిన టీవీని యూకేజీ తరగతి గదిలో పెట్టినామని ఆయన తెలిపారు ఇంకా 1వ తరగతి గదిలో మరో టీవీని పెట్టడం కోసం దాతల సహాయం కొరకు వేచిచూస్తున్నాము. ఆయన చెప్పారు దాతలు ఎవరైనా ఉంటే ముందుకొచ్చి ఎంపీపీ ఎస్ పాఠశాలకు సహకరించాలని ఉపాధ్యాయుల విద్యార్థిని విద్యార్థుల పక్షాన ఆయన కోరారు

# సూర్యాపేట జిల్లా తెలంగాణ గిరిజన సమాఖ్య( టీజీఎస్ )ప్రధాన కార్యదర్శిగా ఇస్లావత్ మనోజ్.

తిరుమలగిరి, జూలై 31 ప్రభాతవార్త

గురువారం రోజు తుంగతుర్తి పద్మశాలి భవన్ లో సూర్యాపేట జిల్లా తెలంగాణ గిరిజన సమాఖ్య కమిటీని ఎన్నుకోవడం జరిగింది . దీనికి అధ్యక్షులుగా రాజారాం , ప్రధాన కార్యదర్శిగా తిరుమలగిరి మండ్నల మామిడాలకు చెందిన ఇస్లావత్ మనోజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇస్లావత్ మనోజ్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా గిరిజనులకు ప్రభుత్వం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ గిరిజన సమాఖ్య ను ముఖ్యంగా యువకులు ముందుకు నడపాలని అన్నారు. ప్రతి గ్రామంలో తెలంగాణ గిరిజన సమాఖ్య కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు అలాగే తన ఎన్నికకు సహకరించిన అందరికీ కూడా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి అనేకమంది గిరిజనులు పాల్గొన్నారు.




# ప్రజలతో మమేకమై. ప్రజా సమస్యలు తెలుసుకుంట

త్రిపురారం.ప్రభాతవార్త:



రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల ను అమలుపర్చాలంటూ, అందుకు ప్రజలతో కలిసి ప్రజా ఉద్యమాలు చేస్తామని బారాస తెలిపింది. ఈ మేరకు గురువారం మండల ంలోని కంప సాగర్ గ్రామంలో ఆ పార్టీ మండల అ డహాక్ కమిటీ అధ్యక్షులు పామోజు వెంకటాచారి పార్టీ మాజీ మండల అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్ రెడ్డి తో కలిసి గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వ పథకాలు అర్హులైన వారందరికీ అందించేలా ప్రజలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, కొత్తగా చేయూత పెన్షన్లు అర్హులైన వారికి అందుతున్నాయా లేదా అనే విషయాన్ని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందేలా అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, అందుకు భిన్నంగా అధికార పార్టీకి మద్దతిస్తూ అధికారులు సైతం అధికార పార్టీ కార్యకర్తలకు ఆయాపథ కాలనీ అందిస్తున్నారన్నారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా వారికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కామర్ల జానయ్య, పెద్దదేవులపల్లి పా క్స్ వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, నాయకులు అనుముల శ్యాంసుందర్ రెడ్డి, కలకొండ వెంకటేశ్వర్లు, బైరం కృష్ణ, జంగిలి శ్రీనివాస్ దోరే పల్లి కొండలు, బొల్లం సైదులు యాదవ్, గుండెబోయిన శీను తదితరులున్నారు.

# సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గం



త్రిపురారం. ప్రభాతవార్త:

ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సంవత్సరాలు పరిష్కారానికి ఐక్య పోరాటాలే మార్గమని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ( యూ ఎస్ పి సి) పిలుపునిచ్చింది. కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాధర్నా కార్యక్రమ పోస్టర్ ను గురువారం స్థానికంగా కమిటీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు టి ఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు కట్ల మధుసూదన్ జొన్నలగడ్డ సైదులు, మోతిలాల్, దయాకర్ తదితరులులు మాట్లాడుతూ స్వరాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత విద్యారంగం ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం దొరుకుతుందని ఆశించామని కానీ 12 ఏళ్లుగా తమ సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని అందరము సంఘటితంగా ఆగస్టు 5 న జిల్లా కేంద్రంలో, 23న రాష్ట్రస్థాయి మహా ధర్నా హైదరాబాద్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు సైదులు, రవి నాయక్,మల్లారెడ్డి, ఇనయతుల్లా, లక్ష్మణ్, వెంకటయ్య, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# సమ సమాజ స్థాపనే ఎర్రజెండా లక్ష్యం: జూలకంటి

*గరిడేపల్లి, జూలై 31 ప్రభాతవార్త*



ఎర్రజెండా పోరాటాలతో వెట్టిచాకిరీ రద్దు మతోన్మాద శక్తులను తిప్పి కొడితేనే దేశ భవిష్యత్తు ఎర్రజెండా తోనే దేశ భవిష్యత్తు స్థానిక ఎన్నికల్లో వామపక్షాలతో కలిసి పని చేస్తాం సమ సమాజ స్థాపన లక్ష్యంగా ఎర్రజెండా పనిచేస్తుందని సిపిఎం పార్టీరాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి పేర్కొన్నారు. కీతవారిగూడెంలో మాజీ సర్పంచ్ సీనియర్ కమ్యూనిస్టు నాయకులు రాచమల్ల రామస్వామి సంతాప సభ గురువారం నిర్వహించారు.దేశంలో ప్రతి మనిషికి నమ్మకమైన జీవితాన్ని అందించే పాలకులు రావాలని కోరారు. ఎన్నికలను వ్యాపారంగంగా మార్చి బూర్జువా పార్టీలు అధికారాలను పొందుతున్నాయని దీంతో ప్రజలకు ఎలాంటి ప్రయోజనాలు చేకూరలేకపోతున్నాయనిఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సమస్యలకు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యానన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం దేశ సంపాదన అంతా కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పిన ఘనత సాధించింది అన్నారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ అంతా తమ చేతుల్లోకి తీసుకొని దేశ ప్రజాస్వామిక వ్యవస్థను విచ్ఛిన్నం చేసే కుట్ర పందుతున్నారని ఆరోపించారు. . కుల మతాల పతీతంగా తమ సమాజం ఏర్పడాలని కమ్యూనిస్టులు ఎర్రజెండా లక్ష్యంగా పెట్టుకొని ఉద్యమాలు చేస్తున్నారు. రైతులకు కూలీలకు కార్మికులకు ఎంతో కొంత న్యాయం జరిగిందంటే అది కమ్యూనిస్టుల వలన జరిగిందని తెలిపారు. ఈ దేశ మంచి భవిష్యత్తు ఎర్రజెండాతోనే సాధ్యమన్నారు. వీర తెలంగాణ సాయుధ పోరాటల ఫలితంగానే వెట్టిచాకిరి రద్దయిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. పెట్టుబడి దారి సామ్రాజవరం దేశాల వైఖరిని ఎర్రజెండా తీవ్రంగా వ్యతిరేకిస్తూ ప్రపంచంలో శాంతి కోసం తీవ్రంగా కృషి చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. రాయినిగూడెం సర్పంచిగా పనిచేసిన రామస్వామి సీనియర్ కమ్యూనిస్టు నాయకులను, ఆయన ఈ ప్రాంత ఎర్రజెండా ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఎర్రజెండా లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు ఎనలేని కృషి చేశారని తెలిపారు. ఎర్రజెండా సిద్ధాంతాన్ని నమ్మి చివరి వరకు ప్రజల కోసం పనిచేసిన రామస్వామి చిరస్మరణీయుడు అన్నారు. రాయినిగూడెం గ్రామంలో స్వర్గీయ రామస్వామి పేరుతో పార్టీ కార్యాలయం తో పాటు ఒక గ్రంథాలయాన్ని నిర్మించేందుకు గ్రామ పార్టీ శాఖ తీర్మానం చేసినట్లు తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వామపక్షాలతో కలిసి ముందుకు వెళ్తామని తెలిపారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి మాట్లాడుతూ నీతిగా, నిజాయితీగా, నిబద్ధతతో కూడిన రాజకీయ నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్న రామస్వామి ఎర్రజెండా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. . ప్రజా సమస్యల పట్ల ప్రశ్నించే గొంతులను అణిచివేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన విధంగా ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందన్నారు. రామస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు నాగర పాండు, ములకలపల్లి రాములు, మట్టపల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, ఎస్.కె యాకూబ్, అనంత ప్రకాష్, దుగ్గి బ్రహ్మం, మేదరమెట్ల వెంకటేశ్వర్లు, పోసపోయిన హుస్సేన్, బాలు నాయక్, సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎల్లావుల రాములు, వెంక రెడ్డి, ఎస్.కె సైదా, నేరేడుచర్ల మాజీ ఎంపీపీ సైదులు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు రజిత, సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు యానాల సోమయ్య, దోసపాటి బిక్షం, దోసపాటి సుధాకర్, బోయిళ్ళ అర్జున్, బొల్లిపల్లి శ్రీనివాస్, యానాల సుశీల, జుట్టు కొండ వెంకటేశ్వర్లు, కళమ్మ, యమ గాని వెంకటేశ్వర్లు, రావిరాల శీను, మీసాల మట్టయ్య, శ్రీను, శీలం శ్రీను, బిక్షం, సిరికొండ శీను,మండవ సైదులు, పాశం వెంకటనారాయణ, నరసింహారావు, మాజీ సర్పంచ్ దేవదానం, మాజీ ఎంపీటీసీ ఎస్.కె చాంద్ మియా, సందీప్ తో పాటు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, సిపిఎం పార్టీ మండల నాయకులు, ప్రజలు, కుటుంబ సభ్యులు

## పెంచిన ఆర్ టి సి అధిక చార్జ్ ల పై డీఎంకు వినతి



*నేరేడుచర్ల జూలై 31 ప్రభాతావార్త*

నేరేడుచర్ల నుండి మిర్యాలగూడ ప్రయాణించే వారికి ఆర్ టి సి టోల్ గేట్ పేరుతో పెంచిన బస్ చార్జీలతోఅదనపు భారం తో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని బిఆర్ యస్ నియోజకవర్గం నాయకులు రాపోలు నవీన్ కుమార్ మిర్యాలగూడ డిపో మేనేజర్ రాంమోహన్ రెడ్డి కి వినతిగురువారం వినతి పత్రాన్ని అందజేశారు,ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ మాట్లాడుతూ టోల్ గేటు ఛార్జీలు పెరిగాయని పేర్కొంటూ, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సు ఛార్జీలను పెంచింది అని కేవలం 15 కిలోమీటర్ల దూరనికి సూపర్ లగ్జరీ కి 95 రూపాయలు, లగ్జరీ బస్ కి 70 రూపాయలు ఛార్జ్ చేస్తున్నారనిఇది వరకు ఎక్స్‌ప్రెస్ బస్ అయితే 30 రూపాయలచార్జీ ఉండేది. ఇప్పుడు దీనికి 65 రూపాయలు చెల్లించుకోవాలిసి వస్తుంది అని ఇక ఆర్డినరీ బస్ అయితే 30 రూపాయలకు పెంచిన ధరతో50 రూపాయలు తీసుకుంటున్నారు అని ఈ ధరల పెంపు గురించి ముందుగా ఎలాంటి సమాచారం లేకపోవడంతో ప్రయాణికులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురి అవుతున్నారని ఇంత చేసిన ఆర్డినరీ మరియు ఎక్స్‌ప్రెస్ లో టికెట్ తీసుకున్న సిట్ దొరికితే గగనగం అని పేర్కొన్నారు దీనిపై వెంటనే చర్య తీసుకోవాలి అని డిపో మేనేజర్ నీ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు, వినతి పత్రం ఇచ్చిన వారిలో బి అర్ యస్ వి రాష్ట్ర కార్యదర్శి ఎండీ షాయబ్ ఉన్నారు

## పౌర హక్కుల ప్రాధాన్యత తెలుసుకోవాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 31 ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరు పౌర హక్కుల ప్రాధాన్యతను తెలుసుకోవాలని మున్సిపల్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి అన్నారు. మున్సిపాల్టీపరిధిలో మొదటివార్డులో గల దద్దనాల చెరువుకాలనీలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా దేశంలో న డిచే పరిపాలన విధానంతోపాటు ప్రతి ఒక్కరు చట్టం యొక్క ప్రాధాన్యత తెలుసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మెరిగ అశోక్,హెడ్ కానిస్టేబుల్ సురేష్,నందిగామ సైదులు,హనీఫ్, మున్సిపల్ సిబ్బంది,ఇతర అధికారులు,స్థానిక వార్డు ప్రజలు,మహిళలు పాల్గొన్నారు.



## అధ్యాపక వృత్తి సమాజ ప్రగతికి మూలం



*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 31 ప్రభాతవార్త*

అధ్యాపక వృత్తి సమాజ ప్రగతికి సోపానం లాంటిదని జిల్లా ఇంటర్ విద్యాధికారి భానునాయక్ అన్నారు. గురువారం ఇక్కడ ప్రభు త్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జానపాటి కృష్ణయ్య పదవీ విరమణ సభలో మాట్లాడుతూ సమాజంలో అధ్యాపక వృ త్తికి సేవాతత్పరతతోపాటు ఆదర్శ విలువలను నేర్పే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో జూనియర్ లెక్చరర్‌గా, ప్రిన్సిపాల్‌గా జానపాటి కృష్ణయ్య చేసిన విద్యా సేవలు గొప్పవన్నారు. పదవీ విరమణ పొందిన ప్రిన్సిపాల్ కృష్ణయ్య మాట్లాడుతూ తన విద్యా బాధ్యతల నిర్వహణలో సహాయ సహకారాలు అందించిన జిల్లా, రాష్ట్ర ఇంటర్ బోర్డు అధికారులకు, అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంఛార్జ ప్రిన్సిపాల్ గుంటుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కృష్ణయ్య ప్రిన్సిపాల్‌గా కళాశాల అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపక బృందం కృష్ణయ్యను శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఆయన కుమారుడు శివహిమసాత్విక్, కుమార్తెలు కృష్ణ య్య దంపతులకు పూలమాలలువేసి షష్టిపూర్తి వేడుక నిర్వహించారు. కళాశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన సివిక్స్, జువాలజి అధ్యాపకులు హేమచందర్,ముస్తఫాలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం, తిరుమలగిరి కళాశాలల ప్రిన్సిపాల్స్ విజయానాయక్,మృత్యుంజయ,అధ్యాపకులు బ్రహ్మచారి, శ్రీనివాసరెడ్డి, నాగుల్‌మీరా, రమేష్, నర్సింహారావు, ఉపేంద్ర, శోభారాణి,హరుణజ్యోతి,మహేష్,తేజ,తిరుమలరావు,శ్రీకాంత్,రామ్మూర్తి,విద్యార్థులు పాల్గొన్నారు.




## దిర్శించర్ల చెరువు శిఖం భూమికి హద్దులు

## ఆక్రమణ ఆరోపణలతో సర్వే చేసి హద్దులు ఏర్పాటు



*నేరేడుచర్ల జూలై 31 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలందిర్శించర్ల మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఊర చెరువు శిఖం భూమిని బుధవారం అధికారులు సర్వే చేసి హద్దురాళ్లను పాతారు, ఈ చెరువుకు 111.26 ఎకరాలశిఖం భూమి ఉండగా చెరువును పరిసర ప్రాంత రైతులు పలువురు ఆక్రమించుకొన్నారని గ్రామస్తులు కొంతమంది స్థానిక తహసిల్దార్ కు, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా గురువారం మండల తహసిల్దార్ సురగి సైదులు ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. చెరువు మొత్తం శిఖం భూమిలో సుమారు 50 ఎకరాలు ఆక్రమణకు గురైనట్లుదీనిలో సుమారు 20ఎకరాలు నాట్లుపెట్టినట్లు గుర్తించారు, రెవెన్యూ సిబ్బంది నీటిపారుదల సిబ్బంది సర్వే చేసి చెరువు శిఖం భూమిని హద్దులు గుర్తించి స్వాధీనం చేసుకొని జెసిబి తో ట్రెంచి కొట్టిచ్చారు, నాటుపెట్టిన పొలాన్ని కూడా తొలగించనున్నట్లు తహసిల్దార్ సైదులు తెలిపారు, ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ డి ఈ అమరేందర్ రెడ్డి, ఏఈ లు శ్రీనివాస్, నవీన్ వర్క్ ఇన్స్ పెక్టర్ రాము పాల్గొన్నారు

## నల్ల కనెక్షన్ల ఆన్ లైన్ పై అవగాహన

*నేరేడుచర్ల జూలై 31 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 60వ రోజు గురువారం 14,15వ వార్డులలో నల్ల కలెక్షన్ల ఆన్ లైన్ పై అవగాహన కల్పించారు,తడి చెత్త పొడి చెత్త మీద ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం , డెంగ్యూ మలేరియాఫైర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు, రోడ్డు వెంట వున్న పిచ్చి మొక్కలు తొలగించారు,7వ వార్డులో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి, కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పిలు, ప్రజాప్రతినిధులు,సమభావనసంఘంసభ్యులు,వార్డుప్రజలు పాల్గొన్నారు

## నేడు హుజూర్‌నగర్‌లో జరిగే సభను జయప్రదం చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 31 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో చేయూత పెన్షనర్ల డిమాండ్లను పరిష్కరించాలని పట్టణంలో నిర్వహించే చేయూత పెన్షనర్ల మహాగర్జన సభలో పాల్గొంటున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడుమంద కృష్ణ మాదిగ సభను జయప్రదం చేయాలని విక లాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ పిలుపునిచ్చారు. గురువారం సంఘముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి సర్కార్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీమేరకు వృద్దు లు, వితంతువులు, గీత, బీడీ, చేనేత కార్మికుల పింఛన్‌లు రూ.4 వేలకు పెంచాలని అలాగే వికలాంగుల పింఛన్ రూ.6 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇస్తున్న మాదిరిగా తీవ్ర వైకల్యంను వికలాంగులకు రూ.15 వేలు ఇవ్వాలని కోరారు. వికలాంగులకు ఉచిత బస్ సౌకర్యం అలాగే వికలాంగుల అట్రాసిటి చట్టం చేయాలని కోరారు. వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి చే యూత పెన్షనర్ల సమస్యలను తీసుకు వచ్చేందుకు ఆగష్ట్ 13న హైద్రాబాద్‌లో జరిగే పెన్షన్‌దారుల మహాగర్జన సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో వాంకుడోతు లాల్‌సింగ్,కుమ్మరి లక్ష్మణ్, మారవేని చంద్రశేఖర్,లక్ష్మారెడ్డి,మహేష్, కట్ట వేద పాల్గొన్నారు.

## గీత కార్మికుని అంతిమయాత్రలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల.



రాజాపేట, జూలై 31 ప్రభాతవార్త

రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు గొడిసెల శ్రీరాములు టిచెట్టు ఎక్కి కల్లు గీస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందగా గురువారం గ్రామంలో జరిగిన అంత్యక్రియలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ప్రభుత్వపరంగా తప్పక ఆదుకోనన్నట్లు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, రాజపేట పట్టణ అధ్యక్షులు ఐరెని నవీన్ కుమార్, మండల నాయకులు గొల్లెన ఐలయ్య, ఇతర నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు బంధువులు, కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాదంలో బసంతాపురం రైతు మృతి



. రాజాపేట జూలై 31 ప్రభాతవార్త

వ్యవసాయ పొలంలో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మెరుగైన వైద్యం కోసం వచ్చి ఓ రైతు మృతి చెందిన సంఘటన ఆందోళనకు దారి తీసింది. డాక్టర్ల నిరక్ష ్యంతోనే ఇంటి పెద్ద దిక్కును కోల్పోయామని బాధిత కుటుంబ సభ్యులు ప్రైవేటు ఆస్పత్రి ఎదుట ఆందోళన చేసి కన్నీరు మునీనురుగా విలపించారు. గురువారం బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు బసంతాపురం గ్రామానికి చెందిన మెండు ప్రభాకర్‌రెడ్డి గత నెల 26వ, తేదీన వ్యవసాయ పొలందున్నే సమయంలో విద్యుత్తు తీగ తెగిపడడంతో ట్రాక్టర్ అదుపుతప్పి కింద పడిపోయాడు. ట్రాక్టర్ కే జీవీల్స్ రైతు రెండు కాళ్లపై వెళ్లడంతో వెంటనే జనగామలోని అంజంతా ఆస్ప త్రికి తీసుకువెళ్ళారు. ఆర్తో డాక్టర్ బాలాజీ కేసును టేకప్ చేయగా, కాలు ఇన్ ఫెక్షన్ ఉందని, తగ్గుముఖం పట్టే వరకు సర్జరీ వాయిదా వేస్తున్నట్లు కుటుంబ స భ్యులకు తెలియ జేశారు. అదే నెల 30వ, తేదీన ప్రభాకర్ రెడ్డిని ఇంటికి తీసుకు వెళ్లా లని వైద్యుడు కోరగా, కండీషన్ సీరియస్‌గా ఉంటే ఎలా తీసుకు వెళ్లమని చెబు తున్నారని నిలదీశారు. దీంతో పేషెంట్ ఆస్పత్రిలోనే ఉండి పోయాడు. గురువా రం తెల్లవారు జామున ప్రభాకర్‌రెడ్డి అకస్మాత్తుగా మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తల్లడిల్లి పోయారు. డాక్టర్ నిర్లక్షతోనే మృతి చెందాని ఆరోపిస్తూ ఆం దోళనకు దిగారు. సమాచారం అందుకున్న ఇద్దరు ఎస్సైలు, పోలీసుల అక్కడకు చేరుకుని బందోబస్తు చేపట్టారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని సాయంత్రం వరకు నిరసన తెలిపారు. కాలు ఇన్‌ఫెక్షన్‌కు గురైతే మరో ఆస్పత్రికి రె ఫర్ చేయకుండా, డాక్టర్ నిరక్ష ్యంతో ఐదు రోజులుగా అస్పత్రిలోనే ఉంచుకోవ డంతో రైతు మృతి చెందారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ బాలాజీ మాట్లా డుతూ పేషెంట్‌కు షుగర్, వీడీఆర్‌ఎల్ పాజిటివ్, ఇన్‌ఫెక్షన్, మోకాళ్ల వాపులు ఉ ండడం తో అవి తగ్గుముఖం పట్టే వరకు సర్జరీని వాయిదా వేసినట్లు చెప్పారు. అంతలోనే గుండెపోటు వచ్చి మృతి చెందారని, ఇందులో తమ తప్పులేదని డా క్టర్ బాలాజీ అన్నారు. కేసునమోదు : రాజాపేట మండలం లోని బసంతపురం గ్రామానికి చెందిన మెండు. ప్రభాకర్ రెడ్డి (40) జులై 27న, ఉదయం 5 గంటలకు ట్రాక్టర్ తో పొలం దున్నుతున్నడగా సుమారు 6 గంటలకు పొలం లో ఉన్న కరెంటు తీగ ఒకటి తెగి ట్రాక్టర్ వెనకాల ఉన్న కల్టివేటార్ పైన పడడం గమనించి ట్రాక్టర్ పై నుండి కిందకి దూకే క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి ట్రాక్టర్ టైర్ కింద పడ్డడం తో రన్నింగ్ లో ఉన్న ట్రాక్టర్ కింద పడి మెండు ప్రభాకర్ రెడ్డి కుడికాలు విరిగింది. దాంతో అతన్ని జనగాం ఆసుపత్రి కితీసుకొని వెళ్ళగా గురువారం ఉదయం 03:30 లో చికిత్స పొందుతూ మరణినట్లు ఎస్సై అనిల్ కుమార్ చెప్పారు

## అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం



తుర్కపల్లి ,జూలై 31 ప్రభాతవార్త

అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు లంబడి హక్కుల పోరాట సమితి జిల్లా నాయకుడు దిరవత్ రమేష్ నాయక్ అన్నారు. గురువారం చలో గాంధీ భవన్ ముట్టడిలో భాగంగా ముందస్తు అరెస్టు చేసి తుర్కపల్లి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంబడి హక్కుల పోరాట సమితి, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కమిటీ నాయకులు చలో గాంధీభవన్ వెళ్లకుండా, తమ హక్కులను పరిష్కరించే ఉద్యమాలను అణిచివేయాలని ముందస్తు అరెస్టు అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నట్టు తెలిపారు. ప్రతి జిల్లా కేంద్రంలో బంజారా భవన్ నిర్మించాలని అన్నారు. ప్రతి లంబడి తండాలో సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, పూజారులకు జీతం ఇవ్వాలని అన్నారు. గిరిజన గురుకులాల్లో సొంతభవనాలు నిర్మించాలని, ఏకలవ్య మోడల్ స్కూల్లో కో ఎడ్యుకేషన్ విధానాన్ని రద్దు చేయాలని, నార్త్ ఇండియన్ ఉద్యోగులను వెనక్కు పంపాలని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో ధరావత్ ప్రవీణ్ నాయక్ భూక్య శేఖర్ నాయక్ ,ధరావత్ సముందర్ నాయక్, భూక్య శ్రీకాంత్ నాయక్, దిరావత్ అనిల్ నాయక్ ,భూక్య ప్రకాష్ నాయక్ ,వాంకుడోత్ మహేందర్, గుగులోతు రాజు, భూక్య నవీన్ ,సైదులు ,రాజు, సురేష్, చింటూ, రాజేష్, సజ్జన్, నాగేష్ ,అనిల్, ఉన్నారు

## పౌరులు తమ హక్కులను పొందాలి



ఆలేరు జులై 31 ప్రభాతవార్త

స్తమాజంలోని పౌరులందరూ తమ హక్కులను పొందాలని తహసిల్దార్ ఆంజనేయులు అన్నారు. గురువారం ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామం లో పౌరహక్కుల దినోత్సవం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ. ప్రతి పౌరుడు తమ హక్కులను వినియోగించుకోవడంతోపాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. నిమ్న జాతుల వారిని కించపరిస్తే చట్టప్రకారం శిక్ష పడుతుందన్నారు. అంటరానితనాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ఎక్కడైనా పౌరహక్కులకు భంగం వాటిల్లితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వివక్ష లేకుండా ప్రజలందరూ కలిసిమెలిసి జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ సత్య ఆంజనేయ ప్రసాద్, పంచాయతీరాజ్ సెక్రెటరీ సాయి, నాయకులు మాజి సర్పంచ్ పిల్లల మరి శంకరయ్య గాజుల దశరథ, తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

: రాజాపేట జూలై 31 ప్రభాతవా ర్త



ఎల్ పి హెచ్ ఎస్ లంబాడ న0గర బేరి మండల అధ్యక్షులు భూక్య శ్రీకాంత్ అన్నారు. లంబాడా ఎజెండా అంశాలను చర్చ గురించి రాష్ట్ర స్థాయిలో జనరల్ బాడీ సమావేశానికి బయల్దేరుతుండగా పోలీస్ లు ముందస్తు అరెస్ట్ చేసి రాజపేట పోలీస్ స్టేషన్ కి తరలించారని చెప్పారు. శ్రీకాంత్ నాయక్ మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన, కులగణనలో ఎస్. టి. లంబాడి జనాభాను బహిర్గతం చేయాలని,. సాగు చేస్తున్న లావాణి, సీలింగ్, పోడు భూములకు శాశ్వతంగా పూర్తి హక్కులతో అసెంబ్లీలో చట్టం చేసి పట్టాలు ఇవ్వాలన్నారు., రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం 7.5 శాతం నుండి పెరిగిన జనాభా ఆధారంగా 14 శాతనికి పెంచాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎల్. పి. హెచ్. ఎస్. మండల ముఖ్య కార్యదర్శి మాలోత్ రాజేందర్ నాయక్ పాల్గొన్నారు.




## అర్హులందరికీ సంక్షేమ పథకాలు



ఆలేరు జులై 31 ప్రభాతవార్త

అర్హులై న వారందరికీ సంక్షేమ పథకాలుఅందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాంతి నాగరాజు అన్నారు. గురువారం ఆలేరు మండలం శారజీపేట గ్రామం లో అర్హులకు నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇందిరమ్మ రాజ్యంలో సబ్బండ వర్గాలకు సంక్షేమం అభివృద్ధి జరుగుతుందని, ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య, మదర్ డైరీ డైరెక్టర్ బత్తుల నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు పెండ్యాల నాగరాజు, కోశాధికారి దూడల అనిల్, మాజీ వైస్ ఎంపీపీ రవి గౌడ్, మాజి గ్రామశాఖ అధ్యక్షులు కంతి మధు, మాజీ ఉపసర్పంచ్ పుట్టల కిష్టయ్య, సీనియర్ నాయకులు రచ్చ ఆంజనేయులు, జేరిపోతుల మల్లేష్, ఎండీ రసూల్, దూడల శ్రీను, నిరటి అయోధ్య, ఎల రాజు, ఆంజనేయులు, విష్ణు, మహేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



...ఆలేరు జులై 31 ప్రభాతవార్త

ఆలేరు మండలం టంగుటూరు గ్రామం లో గ్రామానికి చెందిన పిట్టల రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం శ్రీ కనకదుర్గ ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించి 45 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## డ్రోన్ యంత్రం గురించి అవగాహన సదస్సు



తుర్కపల్లి, జూలై 31 ప్రభాత వార్త

తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం డ్రోన్ యంత్రం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రోన్ ట్రైనర్ స్టీఫెన్ రైతులకు డ్రోన్ ఉపయోగం గురించి వాటితో లాభాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ యోగేష్ ,వ్యవసాయ విస్తారణ అధికారులు జెస్సి, తిరుమలరావు ,రైతులు రాజయ్య, ప్రభాకర్ రెడ్డి, సందీప్ శర్మ ,ప్రభాకర్, రైతులు పాల్గొన్నారు

# గుంతలతో అధ్వానంగా పెరబోయిన గూడెం రోడ్డు

**.రవాణా సమయంలో నరకాయతన పడుతుతున్న ప్రజలు**

**నిత్యం వందల ఇసుక ట్రాక్టర్ల రాకతో చిద్రం అవుతున్న రోడ్డు**

**మానవత్వం మరిచిన అధికారులు**

**ప్రజల కష్టాన్ని పటించుకొనే నాథుడే కరువయ్యాడు.**

*నాగారం జూలై 31 ప్రభాత వార్త*

నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా నుండి పరబోయిన గూడెం వెళ్లే రోడ్డు గుంతలతో అధ్వానంగా తయారైంది. రోడ్డు పై గుంతలు అధిక సంఖ్యలో ఏర్పడి రోడ్డు పూర్తిగా ధ్వంస అయి రవాణా సమయంలో నరకయాతన అనుభవిస్తున్నామని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత ప్రభుత్వం హయమంలో ఇసుక లారీల రాక పోకలతో పూర్తిగా ధ్వంసం అయ్యింది.మూలిగే నక్కపై తాటిపండు పండు పడ్డట్టు కాంగ్రెస్ ప్రభుత్వం నాగారం జాజిరెడ్డి గూడెం మన ఇసుక మన పాలసీ పేరు తో రెండు ఇసుక రిచ్ లను పెరబోయిన గూడెం గ్రామ సమీపంలో అనుమతి ఇచ్చింది అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.జాజిరెడ్డీ గూడెం ఇసుక రిచ్ వల్ల వచ్చే ఆదాయం ఆ గ్రామ పంచాయతీ తీసుకుంటూ రవాణా మాత్రం పెరబోయిన గూడెం మీదుగా నడిపించడం సిగ్గుచేటు అని ప్రజలు ఆరోపిస్తున్నారు.రెండు రిచ్ ల ఇసుక ట్రాక్టర్ లు నిత్యం వందల సంఖ్యలో కలిసి తిరుగు తుండడం తో ఉన్న కాస్త రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది అని ప్రజలు లబోదిబో మంటున్నారు.ప్రతి రోజూ పిల్లలను



పాఠశాలకు తీసుకువెళ్ళి స్కూల్ బస్సు లకు కూడా తిప్పలు తప్పడం లేదు ప్రజలు అంటున్నారు.అత్యవసర సమయాలలో ఆటో లో వెళ్లాలంటే రోడ్డు దాటి మెయిన్ రోడ్డు కు చేరే సమయానికి ప్రాణాలు గాల్లో కలవాల్సిందేనని ఆరోపిస్తున్నారు.ఏడు నుండి ఎనిమిది కిలో మీటర్ల పొడవు ఉన్నా రోడ్డు పరిస ప్రాంతాలలో నరసింహ్యుల గూడెం దుబ్బ తండా మాణిక్యం తండా కంచుగట్ల గూడెం తుంగగూడెం పెరబోయిన గూడెం గ్రామాల లో దాదాపు 3500 జనాభాను కలిగి ఉన్నాయి.పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసి వినతి పత్రాలు అందజేసిన పట్టించుకోకుండ కనీసం మానవత్వం మరిచి వ్యవహరిస్తున్నారని ప్రజలు ధ్వజమెత్తారు. పై గ్రామాల ప్రజల అవస్థలను పట్టించుకునే నాధుడే కరువయ్యాడు అని మండల మేధావి వర్గం భావిస్తుంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించకపోతే ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# గిరిజన హక్కులను విస్మరిస్తున్న కేంద్ర ప్రభుత్వం

*తుంగతుర్తి. జూలై 31. ప్రభాతవా*

కేంద్ర ప్రభుత్వం గిరిజనుల హక్కులను విస్మరిస్తుందని తెలంగాణ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రాజారామ్ విమర్శించారు. గురువారం తెలంగాణ గిరిజన సమాఖ్య తుంగతుర్తి నియోజకవర్గ సమావేశం పద్మశాలి భవన్లో గిరిజన సమైక్య నాయకులు గుగులోత్ నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గిరిజన సబ్ ప్లాన్ నిధులను దారి మల్లించి గిరిజనులకు రావాల్సి న వాటాను కొల్లగొడుతున్నారని అన్నారు .అదేవిధంగా తండాలను గ్రామపంచాయతీ చేసినప్పటికీ పూర్తిస్థాయిలో నిధులు కేటాయించడం వివక్ష చూపిస్తున్నారని అన్నారు. దామాషా ప్రకారం జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని గిరిజన గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచర్ లెక్చరర్ పోస్టులను తక్షణమే భర్తీ చేసి విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో పోరాటాలలో ఉదృతం చేస్తామని అన్నారు .



అనంతరం నియోజకవర్గం నూతన కమిటీ ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా గుగులోత్ నరేష్, ఉపాధ్యక్షులుగా బి సతీష్ ,భానోత్ ప్రతాప్, ప్రధాన కార్యదర్శిగా ఇస్లావత్ మనోజ్ ,సహాయ కార్యదర్శులుగా గుగులోతు నరేష్ ,భాస్కర్ ,కోశాధికారిగా జాటోత్ పవన్, కార్యవర్గ సభ్యులుగా ఇస్లావత్ రాజు ,సురేందర్, వెంకన్న, శంకర్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు బి ప్రతాప్ నరేష్ ఇస్లావత్ భాస్కర్ జాటోత్పవన్ సురేందర్ శీను తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మండల వైద్యాధికారి డాక్టర్ డి రాజేష్**

*పెన్ పహాడ్, జూలై 31( ప్రభాత వార్త )*

సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ డి రాజేష్ అన్నారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెన్ పహాడ్ నందు డి రాజేష్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ,పరిసరాల పరిశుభ్రత ,వ్యక్తిగత ఆరోగ్యం, మంచి ఆరోగ్యపు అలవాట్లు,గురించి విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని మరియు కీటక జనిత వ్యాధుల నియంత్రణ గురించి డ్రై డే ఫ్రైడే యొక్క ప్రాముఖ్యత గురించి చేతుల పరిశుభ్రత టెక్నిక్స్ గురించి వివరించారు. ఈ కార్యక్రమము లో మండల విద్యాధికారి మరియు స్థానిక ప్రధానోపాధ్యాయులు నకిరేకంటి రవి మరియు ఉపాధ్యాయ సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది హెచ్ ఈ ఓ తాడూరి వెంకన్న హెల్త్ అసిస్టెంట్లు వీరమ్మ వెంకటరమణ మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు



## విద్యార్థుల కష్టపడి చదువుతూ లక్ష్యం వైపు పయనించాలి

*తుంగతుర్తి . జూలై 31. ప్రభాత వార్త )*



పాఠశాలలో క్రమశిక్షణతో చదువుతూ లక్ష్యం వైపు పయనించినప్పుడే ఉన్నతమైన ఉద్యోగాలు పొందుతారని యువ వికాస్ కోఆర్డినేటర్ పూర్ణ శశికాంత్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల బాలుర పాఠశాలలో తుంగతుర్తి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల పాఠశాలలో క్రమశిక్షణతో మెలిగి, కష్టపడి చదివి, తను ఎంచుకున్న లక్ష్యం వైపు పయనించాలని కోరారు. విద్యార్థుల చదువు కోసం తమ తల్లిదండ్రులు పడే కష్టాలను వివరించారు.ప్రతి విద్యార్థి పదవ తరగతి పరీక్షల్లో 100!! శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, పి.డి యాకయ్య, సూర్యాపేట లైన్స్ క్లబ్ జెడ్ సి లక్ష్మారెడ్డి ఆర్ సి సంతోష్ తుంగతుర్తి లైన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు తల్లాడ కేదారి కోశాధికారి గుండ గాని రాము, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు ఒరుగంటి శ్రీనివాస్, లైన్స్ క్లబ్ కోఆర్డినేటర్ లక్ష్మీకాంత్ ,కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, యాదగిరి గౌడ్,, గుమ్మడవెల్లి సోమన్న, ఒరుగంటి సుభాష్, వంగాల వెంకన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్యాపేట వార్త



## తుంగతుర్తి నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

*తుంగతుర్తి . జూలై 31.ప్రభాత వార్త*



మండల కేంద్రానికి చెందిన నిరుపేదలైన గాధంగి రేణుక, అనూష ,ఉమా, మామిడి శీను కుటుంబాలకు సామాజిక సోషల్ మీడియాలో వచ్చిన కథనానికి వెంటనే స్పందించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ వెంటనే వారికి ఇందిర ఇండ్లు మంజూరు చేపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది వారి ఆదేశం సారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న వెళ్లి వారు కుటుంబాలకు భరోసా తెలియజేసినారు ప్రజా పాలన భాగంగా నిరుపేదలను రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం ఆదుకుంటుందని తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు కొండరాజు, వీరబోయిన గంగరాజు, వీరబోయిన రాములు, మంగళపల్లి నాగరాజు, అక్కినపల్లి రాములు, ఉప్పుల శ్రీను, బత్తుల జలంధర్, కొండా పరశురాం, చంటి తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది

*మోతె జూలై 31 ప్రభాత వార్త..*



రైతు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు నామవరం, హుస్సేన బాధ గ్రామాలలో ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన పశువుల కొట్టాలకు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, యూత్ అధ్యక్షులు వెలుగు వీరన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు లింగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ,రైతులు ,తదితరులు పాల్గొన్నారు

## నేడు మండలానికి ఎమ్మెల్యే పద్మావతి రాక

*.మోతె.. జూలై 31 ప్రభాత వార్త.*

.కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి శుక్రవారం మోతె మండలంలో పర్యటించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో నూతన రేషన్ కార్డులను ఎమ్మెల్యే పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు ,అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## చేతి వృత్తిదారుల సంక్షేమానికి నిధులు మంజూరు చేయాలి

భువనగిరి రూరల్ జులై 31 ప్రభాతవార్త:



రాష్ట్రంలో వెనుకబడిన చేతి వృత్తి దారుల సంక్షేమానికి ప్రభుత్వం నిధులు కేటాయించ డంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని చేతి వృత్తి దారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ బోలగాని జయరాములు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వృత్తిదారుల భవన్లో దయ్యాల నరసింహ అధ్యక్షతన సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జయరాములు మాట్లాడుతూ తెలంగాణ సాధన పోరాటంలో వెనుకబడిన చేతి వృత్తి దారులంతా పెద్ద సంఖ్యలో ఉద్యమంలో పాల్గొని తెలంగాణ వస్తే తమ బతుకులు బాగుపడతాయని ఆశపడ్డారని, తెలంగాణ వచ్చి పది సంవత్సరాలు గడిచిన వారి బతుకుల్లో ఎలాంటి మార్పు రాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం గత పాలననే కొనసాగిస్తూ నిధులు మంజూరు చేయకుండా చేతివృత్తిదారులను నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా వృత్తిదారులంతా తమ సమస్యల పరిష్కారం కోసం సంఘటితమై ఐక్యంగా కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాల ద్వారానే సాధించుకోవాలని ఉన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు

### గత ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని సరిచేస్తూనే అభివృద్ధి

నార్కట్పల్లి ప్రభాతవార్త జులై 31



రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు అందివచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు.గురువారం మండలంలోని బ్రాహ్మణవెల్లంల, ఔరవాణి గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు.బ్రహ్మణవెల్లంల, ఔరవాణి గ్రామాల్లో 2018 నుండి నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉన్నాయి,వాటి కోసం నిధులు కేటాయించి త్వరగా పూర్తి చేసి పేదలకు అందిస్తామని అన్నారు.గడిచిన ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదు, రేషన్ కార్డులుఇవ్వలేదు, కేవలం మాటల గారడీతోనే పబ్బం గడిపినారు కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గూడు కోసం ఎదురుచూస్తున్న పేదవారి కోసం 3500 ఇండ్లు కేటాయించామని తెలిపారు.నల్గొండ జిల్లాలో శివన్నగూడెం, బ్రాహ్మణవెల్లంల, డిండి, నక్కలగండి, పిలాయిపల్లి, ధర్మారెడ్డి కాలువలకు నీళ్లు వచ్చే ఏ ప్రాజెక్టు ను పూర్తి చేయలేదు,ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టు ను పూర్తి చేసి నేడు కాలువల ద్వారా సాగు నీరు అందిస్తున్నాం అని అన్నారు.గత ప్రభుత్వంలో బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టు మీద వివక్ష చూపి ప్రాజెక్టు పూర్తి కాకుండా చేశారని ఆరోపించారు.ఈ రాష్ట్రన్ని గత పాలకులు అన్ని రకాలుగా విధ్వంసం చేసినప్పటికీ ఆ విధ్వంసంను సరి చేస్తూ అభివృద్ధి పధంలో ముందుకు సాగుతున్నామని అన్నారు. నీళ్ల విషయంలో ,బంకచర్ల ప్రాజెక్టు విషయంలో నాటి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంకి లాభం చేకూరే విధంగా ప్రయత్నం చేశారని ఆరోపించారు.కానీ అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు ప్రయత్నిస్తున్న ప్రజా ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య,మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య,నాయకులు బండ సాగర్ రెడ్డి,పబ్బతిరెడ్డి వెంకట్ రెడ్డి, వడ్డె భూపాల్ రెడ్డి,సట్టు సత్తయ్య,పుల్లెంల అచ్చాలు,సమ్మద్,సత్యనారాయణ, రాధారపు భిక్షపతి,అధికారులు ఎంపిడిఒ ఉమేష్, గ్రామస్థులు,లబ్దిదారులు,మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులకు ఆహ్వానం

వేములపల్లి, జులై 31ప్రభాత వార్త



తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఆరు నుంచి పదవ తరగతులలో, ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసి, బైపిసి, సిఈసి గ్రూపులలో మిగిలిన సీట్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సుజాత తెలిపారు.

## డీఈఓ ఆకస్మిక తనిఖీ

పెన్ పహాడ్, జులై 31( ప్రభాత వార్త)



మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల సింగారెడ్డి పాలెం పాఠశాలను గురువారం సూర్యాపేట జిల్లా విద్యాధికారి అశోక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయ విద్యార్థుల హాజరు పట్టికలను, రికార్డులను, మధ్యాహ్న భోజన నిర్వహణను ఆయన పరిశీలించారు. మధ్యాహ్న భోజన సరఫరా వివరాలు పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల్లోని అభ్యాసన సామర్థ్యాలను వెలికితీయడానికి ఏబీసీ ఫ్రీటెస్ట్ ను బాగా ఉపయోగించుకోవాలని తద్వారా పిల్లల్లో చదువుపై జిజ్ఞాస కలిగించాలని, ప్రతి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుడు సమయపాలన పాటించాలని అలాగే పాఠశాల వేళల్లో సెల్ ఫోన్ ను వాడరాదని కోరారు. నాటిన మొక్కలను సంరక్షించాలని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని కోరారు. అనంతరం జానారెడ్డి నగర్ లో పునః ప్రారంభం చేస్తున్న పాఠశాల స్థితిగతుల గురించి ఆరా తీశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి నకిరే కంటి రవి, స్థానిక ఉపాధ్యాయులు ఎన్. శ్రీనివాసులు, అంగన్వాడి టీచర్ దివ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల నిర్మాణాల వేగవంతంగా పూర్తి చేయాలి

భువనగిరి ,జులై 31 ప్రభాతవార్త



:ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులందరు ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.గురువారం భువనగిరి మండలం హన్మాపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో ఉన్నాయి, అవి ఏ దశలో ఉన్నాయని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.లబ్ధిదారులు అందరూ వేగంగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. డబ్బులు గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి సోమవారం మీ అకౌంట్ లలో డబ్బులు జమ అవుతున్నాయని లబ్ధిదారులకు సూచించారు.ఇండ్లు ప్రారంభించడానికి ఆర్థికంగా ఇబ్బందులు ఉంటే మీ గ్రామంలో మహిళా సంఘాల ద్వారా లోన్ తీసుకొని ఇంటి నిర్మాణాలు వేగంగా చేపట్టాలన్నారు. మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల పనులకు సంబంధించిన మెటీరియల్ ను కూడా తక్కువ ధరలకు ఇచ్చేందుకు ప్రతి మండలంలో కమిటీలు వేశామని తదనుగుణంగా లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ఇంటి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు.

## ఘనంగా ముగిసిన ప్రతిష్ఠాపన మహోత్సవాలు

నార్కట్పల్లి ప్రభాతవార్త జులై 31

గత 3 రోజులుగా నిర్వహిస్తున్న నార్కట్పల్లి పట్టణ కేంద్రంలో గురిజ అశోక్ స్వామి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయ ప్రతిష్ఠాపన మహోత్సవాలు ఘనంగా ముగిసినవి.బుధవారం యంత్రస్థాపన, అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించిన అనంతరం సాయంత్రం పట్టణ వీధులలో అమ్మవారి శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు.శివసత్తులు,పోతురాజు వేషధారణలో భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో శోభాయాత్రలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు.ఎంతో భక్తి శ్రద్ధలతో గ్రామంలో ఎల్లమ్మగుడిని నిర్మించినందుకు భక్తులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ అశోక్ స్వామిని అభినందించారు.




## జూలకంటిని కలిసిన ప్రైవేటు కళాశాలల యాజమాన్యం

చౌటుప్పల్, జులై 31 ప్రభాతవార్త



సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డిని ప్రైవేటు కళాశాలల యాజమాన్యం గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గత నాలుగు సం.రాలుగా ఉపకార వేతనాలను రాక తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నామని, కనీసం కళాశాలల విద్యుత్ బిల్లులు చెల్లించలేకపోతున్నామన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పక్షాన తమకు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు కళాశాలల యాజమాన్యం ప్రతినిధులు బత్తుల శంకర్, గంగాపురం జంగయ్య, వల్లమల్ల రాజశేఖర్, సిలివేరు శ్రీనివాస్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్ తదితరులున్నారు.

## ఆర్టీసీ బస్ కు నిప్పు పెట్టిన కేసులో ఇద్దరు రిమాండ్

### భూ ఆక్రమణ చర్చను పక్కదారి పట్టించేందుకు కుట్ర

### మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ లక్ష్మయ్య

మిర్యాలగూడ. జులై 31 ప్రభాతవార్త మిర్యాలగూడ

డిపో కు చెందిన ఆర్టీసీ బస్సుకు నిప్పు పెట్టిన ఇద్దరిని మిర్యాలగూడ రూరల్ పోలీసులు గురువారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గత నెల 23వ తేదీ అర్ధరాత్రి తడకమళ్ల గ్రామంలోని... ఎంపీపీ ఎస్ స్కూల్ ఎదుట పార్క్ చేసిన మిర్యాలగూడ ఆర్టీసీ డిపో బస్సును తగలబెట్టిన విషయమై బస్ కండక్టర్ బాలకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా తడకమళ్ల గ్రామానికి చెందిన కుసుమ సుదర్శన్ రెడ్డి ... తన పొలం పక్కనే ఉన్నటువంటి సబ్ స్టేషన్ భూమిని ఆక్రమించినట్లు వచ్చిన ఆరోపణలపై చర్చను పక్కదారి మళ్లించేందుకు ఇదే గ్రామానికి చెందిన తంగేళ్ల జానకి రెడ్డి తండ్రితో కలిసి క్యాన్ లో డీజిల్ ను తన ఇంట్లో నుంచి తెచ్చిన సుదర్శన్ రెడ్డి బస్సుకు నిప్పు పెట్టి అంటించాడని చెప్పారు. అనంతరం ఎవరికి అనుమానం రాకుండా గ్రామం నుంచి వెళ్లిపోయినట్లు తెలిపారు. విశ్వసనీయ సమాచార మేరకు పట్టుకున్నట్లు చెప్పారు. వీరిపై రౌడీ షీట్ ఓపెన్ చేసి వీరి నుంచి దుస్తులను, లైటర్, సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. తంగేళ్ల జానకి రెడ్డి పైమిర్యాలగూడ రూరల్, వేములపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో 8 కేసులు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయటంతో పాటు భూ ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పి ఎస్ ఐ లింగారెడ్డి.రైటర్ సైదా నాయక్. కానిస్టేబుళ్లు వి మహేష్. సైదులు. సోయల్ తదితరులు పాల్గొన్నారు.



# పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు

పెన్ పహాడ్,జూలై 31( ప్రభాత వార్త )

పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలో ని చెట్ల ముకుందాపురం లో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు ని పెన్ పహాడ్ తాసిల్దార్ ధారావతు లాలు నాయక్ ,ఎస్ ఐ కస్తాల గోపికృష్ణ సంయుక్తంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా తాహసిల్దార్ ధారావత్తు లాలు నాయక్ మాట్లాడుతూ చట్టం దృష్టిలో అందరూ సమానమేమని కుల వివక్షత ఉండకూడదని, గ్రామాలలో కుల వివక్షత చుపి దళితులను చిన్న చూపు చూసినట్లయితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని వారన్నారు, ప్రతి విషయంలోనూ నేను పెద్ద, మాది మేమే గొప్ప అనే అహంకారం లేకుండా, ప్రజలందరూ సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని ఎటువంటి కుల వివక్షత లేకుండా కలుపుకొని పోవాలని ప్రజలకు సూచించారు, పెన్ పహాడ్ ఎస్ ఐ కస్తాల గోపికృష్ణ మాట్లాడుతూ గ్రామాలలో పల్లెల్లో గంజాయి విక్రయించిన గంజాయి వేరే పట్టణాల నుండి పల్లెలకు తీసుకువచ్చిన, గంజాయి అమ్మిన సమాచారం అందించాలని ప్రజలకు తెలిపినారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్తును ఆగం చేసుకోవద్దని చెడు మార్గంలో నడవకూడదని ,గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి యువత జీవితాన్ని, జీవితాలను చిత్తు చేసుకోవద్దని, వారు యువకులకు తెలిపారు. యువత మంచి మార్గాన్ని ఎంచుకోవాలని యువతను కన్న తల్లిదండ్రుల కలలను నెరవేర్చటం కొరకు



కృషి చేయాలని ఆయన యువతకు సూచించారు.గ్రామంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే ఏ విషయా లైనా సరే చట్ట రీత్యా వారిపై చర్య తీసుకో న బడుతుందని గ్రామంలో కులమత బేధాలు లేకుండా అందరూ సోదర భావంతో మెలగాలని సూచించారు .ఎవరైనా కుల వివక్షతో దూషించిన గాయపరిచిన సాక్షాధారాలతో అట్టి వారిపై ఎస్సీ ఎస్టి కేసు నమోదు చేయాల్సి వస్తుందని చట్టం పరిధిలో అందరూ సమానమేనని దేవాలయాలకు దళితులని ప్రవేశం కల్పించాలని కోరారు . ఆర్ ఐ అజిజ బేగం, జూనియర్ అసిస్టెంట్ నజీర్, ప పంచాయితీ కార్యదర్శి జానకి రాములు, గ్రామములోని ప్రజలు యువకులు దళిత నాయకులు పాల్గొన్నారు.

## పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలి

మోతె .. జూలై 31 ప్రభాత వార్త.



. పిల్లలను ప్రభుత్వ బడిలోచేర్పించాలని మండల ప్రత్యేక అధికారి సీతారాం నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు వద్ద ప్రాథమిక పాఠశాలను ప్రారంభించారు. ప్రభుత్వ బడిలో ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు. ఎంఈఓ గోపాలరావు. గ్రామ సెక్రెటరీ సంపత్ కుమార్. స్కూల్ టీచర్ రేణుక. అంగన్వాడి టీచర్ సంధ్య. పిల్లల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణ కోసం కరాటే దోహదం ఎస్ఐ విజయ్ భార్గవ్

చౌటుప్పల్, జూలై 31 ప్రభాతవార్త

ఆత్మరక్షణ కోసం కరాటే, కుంగ్ఫ్యూలు ఎంతగానో దోహదపడుతాయని ఎస్ఐ విజయ్ భార్గవ్ అన్నారు. స్థానిక ప్రతిభా ఒకేషనల్, శ్రీమేధా జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు ఉచిత కుంగ్ ఫ్యూ, కరాటే శిక్షణా కార్యక్రమాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. కుంగ్ఫూ, కరాటే బ్లాక్ బెల్టు బొడ్డు పరమేష్ ఆధ్వర్యంలో విద్యార్థినీలకు ఉచిత కకరాటే శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అమ్మాయిలపై జరుగుతున్న దాడులను అరికట్టాలంటే కరాటే ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఉచిత శిక్షణను సమకూర్చిన కళాశాల యాజమాన్యంను ఆయన అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి, ప్రిన్సిపల్ సిలివేరు శ్రీనివాస్, లింగస్వామి, రాజు, నిరంజన్, బాలక్రిష్ణ, రాజేష్, జ్యోతి, రజిత, నవ్య, జ్యోతి, భాగ్యలక్ష్మి, రాణి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## తల్లిపాల వారోత్సవాలను విజయవంతం మిర్యాలగూడ

మిర్యాలగూడ. జూలై 31 ప్రభాతవార్త



తల్లిపాల వారోత్సవాల నిర్వహణకు ప్రత్యేక క్యాలెండర్, కార్యాచరణ రూపొందించినట్లు మిరా ్యలగూడ అర్బన్ సిడిపిఓ మమత తెలిపారు. గురువారం స్థాని కంగా ఆమె మాట్లాడుతూ ఈనెల ఒకటి నుండి 7వరకు బిడ్డకు పాలిచ్చే, తినే పద్ధతులపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. జరిగిం దన్నారు.ఆగస్టు ఒకటిన ఈనెల ఒకటిన మండల, సెక్టార్ స్థాయి అంగన్వాడి టీచర్స్, ఆశా వర్కర్లకు థీమ్ అవగాహన కల్పిస్తామన్నారు.గర్భిణులైన మహిళలు 3వ త్రైమాసికం,06 నెలల, 624 నెలల పిల్లల ఇళ్లు సందర్శన ఉంటుందన్నారు.సెక్టార్ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్స్, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు, పోషన్ బ్లాక్ టీమ్స్ పాల్గొంటాయన్నారు.గర్భిణులు, పాలిచ్చే తల్లులు, మహిళలు, పెద్దలు, వార్డు సభ్యులు పాల్గొనవచ్చన్నారు.తల్లిపాలు, అనుబంధ ఆహారం ప్రారంభంపై అవగాహఆగస్టు 2 నుండి 7 వరకు ప్రభుత్వ, ప్రైవేట్ ప్రసూతి ఆసుపత్రుల సందర్శన ఉంటుందన్నారు.ఉద్యోగ స్థలాల్లో త ఈనెల 4న గ్రామస్థాయిలోఅన్నప్రాసనపై అవగాహన. 6 నెలలలోపు బిడ్డలకు సరైన సమయంలో అనుబంధ ఆహారం మొదలుపెట్టడం,తల్లిపాలను 2 సంవత్సరాల వరకు కొనసాగించమని ప్రోత్సాహిస్తామన్నారు. 7న స్వయం సహాయక సంఘాలతో సమావేశాలు నిర్వహించి సభ్యులకు అవగాహన కల్పించనున్నామన్నారు. ఇంటింటికి అంగన్వాడీ కౌన్సిలింగ్ పుస్తకం ద్వారా ప్రతి రోజు ఇంటి సందర్శనలు ఉంటాయన్నారు.

## జూడో పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు

మిర్యాలగూడ, జులై 31 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని బీసీ భవన్ లో గురువారం జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్, జూడో పోటీలలో స్థానిక జెడ్పిహెచ్ఎస్ ఇస్లాంపురం ఉర్దూ మీడియంలో 10 వ తరగతి విద్యార్థిని అఫీఫా ఫర్హీన్ 48 కిలోల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపికైంది. అదేవిధంగా ఇదే పాఠశాలకు చెందిన 6 వ తరగతి విద్యార్థి అబ్దుల్ రహమాన్ 50 కిలోల విభాగంలో సిల్వర్ మెడల్,6 వ తరగతి విద్యార్థి ఎండి ఫర్హాన్ 30 కిలోల విభాగంలో సిల్వర్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జూడో జిల్లా జనరల్ సెక్రెటరీ షేక్ పర్వేజ్, పాఠశాల పిఈటి అష్రఫ్ అహ్మద్, ఉపాధ్యాయుడు అయూబ్ ఖాన్ లు విద్యార్థులను అభినందించారు.



## పెసర పంటలో తెల్ల దోమ, తామర పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

పెన్ పహాడ్, జులై 31( ప్రభాత వార్త )



మండల పరిధిలోని గాజుల మల్కాపురం శివారులోని రైతు గుండు అంజయ్య పెసర పంట ను మండల వ్యవసాయ అధికారి బానోత్ అనిల్ కుమార్ మరియు విస్తరణ అధికారి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ పెసర పంటలో తెల్లదోమ మరియు తామర పురుగును గమనించడం జరిగింది అని ,తెల్లదోమ ఆశించినట్లయితే నివారణకు ట్రైజోఫాస్ 2 లేదా ఎసిటామి ప్రిడ్ 0.2 లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అని తెలిపారు. తామర పురుగు ఆశించినట్లయితే ఎసిఫేట్ 1 లేదా ఫిప్రోనిల్ 1 లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి బానోత్ అనిల్ కుమార్ అన్నారు.

## చిన్నోడిని చితకబాదిన అంగన్వాడి ఆయా

నూతనకల్.. జులై 31 ప్రభాతవార్త.



. అంగన్వాడి కేంద్రంలో చదువుతున్న రెండు సంవత్సరాల చిన్నోడిని ఆ కేంద్రంలో పనిచేస్తున్న ఆయా చితకబాదిన సంఘటన మండల పరిధిలోని మాచినపల్లి అంగన్వాడి కేంద్రంలో చోటుచేసుకుంది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన కొండి సోమమ్మ అంగన్వాడి కేంద్రం1 లో ఆయాగా పనిచేస్తుంది.అంగన్వాడి టీచర్ నెలసరి నిర్వహించే మీటింగ్ లో భాగంగా మండల కేంద్రంలోని ఉన్నతాధికారులతో నిర్వహించే మీటింగుకు హాజరు కాగా కేంద్రంలోని పిల్లలను బాధ్యతగా చూసుకోవాల్సిన ఆయా విచక్షణ కోల్పోయి చిన్నారి బాలుడినీ చితక బాధడంతో పిల్లవాడి వీపుపై దద్దుర్లు(వాతలు)వచ్చి విపరీతంగా ఏడవడంతో గమనించిన తల్లిదండ్రులు విషయాన్ని తెలుసుకొని మండల కేంద్రంలోనీ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.పిల్లాడిని చితకబాదిన ఆయాపై కఠిన చర్యలు తీసుకొని మరల ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు కోరారు.అంగన్వాడి సూపర్వైజర్ మంజులత వివరణ..అంగన్వాడి సూపర్వైజర్ మంజులత ను వివరణ కోరగా పిల్లవాడిని చితకబాదిన సంఘటన మా దృష్టికి వచ్చిందని ఉన్నతాధికారులతో మాట్లాడి అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి ఆయాపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

## రేవూరుతోపాటు మూడు గ్రామాలలో గ్రామ సభలు

మేళ్లచెరువు జూలై 31 ప్రభాతవార్త



మండలంలోని రేవూరు, హేమ్లతండా, వేపలమాదారం గ్రామాలలో గురువారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ బృందం సోషల్ ఆడిట్ ఆధ్వర్యంలో గ్రామ సభలు జరిగాయి. 2024..25 కాలంలో రేవూరులో ఉపాధి పనులు రూ.53 లక్షల 97 వేలు, హేమ్లతండాలో రూ.46 లక్షల 26 వేలు, వేపలమాదారంలో రూ.44 లక్షల 1 వేయి పనులను ప్రజలకు వివరించారు. ఈ సభలలో ఏపీవో కన్నెకంటి శైలజ,ఎస్ఆ ర్పి కోలపాక సురేంద్రబాబు,ఈసి అల్లుబెల్లి సందీప్‌రెడ్డి,గ్రామ కార్యదర్శులు కాంపాటి వెంకటేశ్వర్లు,కనిశెట్టి నాగేంద్రబా బు,పందిళ్లపల్లి గురవారెడ్డి,డిఆర్ పిలు తేజశ్రీ,శ్రీలత, రాంబాబు,క ృష్ణవేణి,అశ్వని,డెక్కం వీరయ్య,బోయి నాయక్ ,వెంకటరెడ్డి, సైదావతి,అరుణతోపాటు మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్ద లు, అధిక సంఖ్యలో గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా నిర్మించుకోవాలి

సంస్థాన్‌నారాయణపురం, జూలై 31 ప్రభాతవార్త

ఇందిరమ్మ ఇండ్లను నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ త్వరిత గతిన పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి జయశ్రీ అన్నారు. గురువారం నారాయణపురం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో ఇండ్లను సందర్శించి నిర్మాణ పనులను సమీక్షించారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలో అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్షించి వేగవంతంగా ఇండ్ల నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గుండాల మండలాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతాం

## నవాబుపేట రిజర్వాయర్‌లోకి నీటిని వదిలిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

*గుండాల, జూలై 31 ప్రభాతవార్త*



నిండు వర్షాకాలంలో నీళ్లు లేక బీడు భూములుగా మారిన వ్యవసాయ భూములకు ప్రాణం పోసేందుకు కృతనిశ్చయంతో మందుకు సాగుతున్నామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం ఆయన నవాబుపేట రిజర్వాయర్‌లోకి నీటిని అందించే దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారా వచ్చే సాగునీటి జలాలను కుందారం వద్ద గేటు తిప్పి వదిలారు. నిండు వర్షాకాలంలో వరుణ దేవుడు కరుణించక నారుమళ్లు ఎండిపోతూన్నయని పలువురు రైతులు బుధవారం గుండాల పర్యటకు వచ్చిన ప్రభుత్వ విప్ ముందు తమ ఆవేధనను వెలుబుచ్చారు. దీనికి స్పందించిన బీర్ల అయిలయ్య సమస్యను రాష్ట్ర ఇరిగేషన్ శాఖా మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. నవాబుపేట రిజర్వాయర్‌ను తక్షణమే నింపేలా జలాలను విడుదల చేసి గుండాల మండలానికి తాగునీటిని అందించాలని సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు నవాబుపేట రిజర్వాయర్‌కు దేవాదుల ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయడంతో గురువారం ఎమ్మెల్యే గేట్లు తిప్పి రిజర్వాయర్‌లోకి జలాలను వదిలారు. వారం రోజుల్లోపు రిజర్వాయర్ నిండే అవకాశం ఉన్నాయని, త్వరలోనే గుండాల మండలానికి నీటిని విడుదల చేసి మండల పరిధిలోని ప్రతి గొలుసుకట్టు చెరువును నింపుతామని అన్నదాతలకు ఆయన భరోసా ఇచ్చారు. తాగు, సాగునీటి వనరులను రప్పించి ఆలేరు నియోజవకర్గంను సస్యశ్యామలంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. అసంపూర్తిగా వదిలేసిన దేవాదుల కాలువ నిర్మాణ పనులను త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతో జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డిల సహకారంతో తాగునీరు లేక ఎడారులుగా మారిన ఆలేరు నియొజవకర్గ ప్రజలకు తాగునీరు అందించేందుకు ప్రణాళిక బద్దంగా ముందుకు పోతున్నామన్నారు. నిండు వేసవిలో సైతం దందమళ్ల రిజర్వాయర్ నుంచి బిక్కేరు వాగులోకి జలాలను వదిలి అన్నదాతలను ఆదుకోవడం జరిగిందన్నారు. పార్టీల తారతమ్యం లేకుండా సంక్షేమ అభివృద్ధి పనులను నియోజవకర్గంలో అమలు చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. వెనుకబడిన ఆలేరు నియొజవకర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ముందుకు పోతున్నామన్నారు. దేవాదుల ఎత్తిపోతల పథకం నుంచి నవాబుపేట రిజర్వాయర్‌కు వచ్చే నీటి సామర్ధ్యంను పెంచాలని సంబంధిత అధికారులను కోరగా, సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించారు.



# నేడు యాదాద్రి పవర్ ప్లాంట్ కు రానున్న డిప్యూటీ సి ఎం భట్టి

*మిర్యాలగూడ, జూలై 31 ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం మిర్యాలగూడ డివిజన్లోని దావ ుంచర్ల మండలం వీర్లపాలెం వద్ద ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యాదా్ర ది థర్మల్ పవర్ ప్లాంట్ కు నేడు( ఆగస్టు1) రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రవ ార్క వస్తున్నట్లు అధి కారికంగా వెల్లడ ించారు. మంత్రులు ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్ మ్రణ్ లతో కలిసి పాల్గొననున్నట్లు వెల్లడించారు. ప్లాంట్లో సకల సౌకర్యాలతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్ కు శంకుస్థాపన చేయటంతో పాటు, 1వ యూనిట్ ను జాతికి అంకితం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమం వివరాలు ఇలా ఉన్నాయి. ఉదయం 9 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుండి ప్రత్యేక హెలికాప్టర్ లో బయలుదేరిన మంత్రులు 10 గంటలకు యాదాద్రి పవర్ ప్లాంట్ కు చేరుకుంటారు. 10:15 గంటల నుండి 11:00 వరకు ఇంటిగ్రేటెడ్ టౌన్షిప్ కు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించి,11:00 గంటల నుండి 11:45 వరకు యూనిట్ 1ని ప్రారంభించి జాతికి అంకితం చేస్తారు.12:00 గంటల నుండి మధ్యాహ్నం1:00 గంట వరకు అధికారులతో సమీక్షా సమావేశం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహిస్తారని, 1:45 గంటలకు తిరిగి బేగంపేట వెళ్లిపోనున్నట్లు తెలిపారు.

# ఘనంగా సుదర్శనస్వామి తిరునక్షత్ర అభిషేకం

*మేళ్లచెరువు జూలై 31 ప్రభాతవార్త*





స్థానిక శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ గురువారం సుదర్శనస్వామి తిరునక్షత్ర అభిషేకములు, గోమాతకు ప్రత్యేక పూజలు, సహస్రనామ అర్చనలు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, పల్లకీ సేవలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో పల్లకీ సేవలు, హారతులు, అభిషేకములు, భజనలు, దత్తాత్రేయస్వామి వారికి స హస్రనామ అర్చనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,బట్టర్ శేషు,కొంక పాక శివవిష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి

*గుండాల ,జులై 31 తర్వాత వార్త :*

ప్రభుత్వ ఆసుపత్రిలో వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గుండాల మండల కేంద్రంలోని పి.హెచ్.సి ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది అంతా విధులకు వచ్చారా అని ఆరా తీశారు. సమయపాలన పాటించాలన్నారు . వైద్యాధికారులు అందుబాటులో ఉండి పేషెంట్లకు సరైన సమయంలో చికిత్స అందించాలన్నారు. రోజు ఓపి కి ఎంత మంది పేషెంట్లు వస్తున్నారని,ఆస్పత్రిలోని ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వివరాలను డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రి లో ప్రతి నెల ఎన్ని డెలివరీలు జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. జులై మాసంలో ఎన్ని డెలివరీలు అయ్యాయని అడిగి తెలుసుకొని, ప్రసవాల సంఖ్య పెరగాలని అన్నారు.ఆసుపత్రి కి వచ్చిన రోగులకు మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మందుల కొరత లేకుండా చూడాలన్నారు మాత, శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. సిబ్బంది పనితీరు పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేయడం అందుబాటు మరింత సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు .సబ్ సెంటర్లకు భవనాల కొరత ఉందని , కొన్ని భవన నిర్మాణాలు మధ్యలోనే ఆగిపోయాయని స్థానిక వైద్యాధికారి జిల్లా కలెక్టర్ దృష్టి తీసుకుపోగా సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు జిల్లా వైద్యాధికారి మనోహర్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ హైమావతి, సిబ్బంది వెంకటేశం ,సుజాత, కరుణ, రవి, కార్తీక్, రేఖ, కృష్ణ ,అన్నపూర్ణమ్మ ,దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు



## సాహితి ..ఘనంగా సన్మానించిన ప్రధానోపాధ్యాయులు




మునుగోడు జూలై 31 ప్రభాతవార్త

మ్మునుగోడు మండల పలివెల ప్రభుత్వ పాఠశాలల్లో 553 మార్కులతో మండలం టాపర్ గా నిలిచి బాసర ట్రిబుల్ ఐటీ లో ఇంజనీరింగ్ సీటు సాధించిన చెరుకు సాహితి ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు గురువారం ఘనంగా సన్మానించి మెమోంటో ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల కీర్తిని రాష్ట్రస్థాయిలో ప్రాచుర్యం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ట్రిబుల్ ఐటీలో సీటు పొందడం పట్ల ఎంతో గర్వం గా ఉందన్నారు. ఇది మా పాఠశాల చరిత్రలో మరో గొప్ప మైలురాయి నిలిచిందన్నారు.201516 విద్యా సంవత్సరంలో గోసుకొండ మోహన్ అనే విద్యార్థి ఐఏఎస్ ఉద్యోగానికి ఎంపికైన విషయం గుర్తు చేశారు. ఈ విజయాలు ఉపాధ్యాయుల సమిష్టి కృషి ఫలితమేనని అన్నారు. సాహితి కలెక్టర్ కావాలనే కలను నిజం చేసుకోవాలని ఆకాంక్షి స్తూ నిరంతరం కృషి చేయాలని సూచించారు. గ్రామస్తులు ప్రభుత్వ పాఠశాలను నమ్మి మన ఊరిలోని బడిలోనే మన పిల్లలకు విద్యాభ్యాసం కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గేర నరసింహ, రఫీ, పెరిక నరసింహ, ఉయ్యాల యాదయ్య, వెంకటేశ్వర్లు, విలియం రాజు, లక్ష్మీ న్న నరసయ్య, బాలరాజ్, వెంకన్న, రాఘవేందర్, గణేష్, మహేష్ ఉపాధ్యాయురాలు లింగమ్మ, కవిత, సావిత్రి, ప్రియాంక పరాజ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కుర్నవల్లి సొసైటీ పాలకవర్గం రద్దుకు కమీషనర్ సిఫారసు..?

**కోటి ఆరు లక్షల రూపాయలు రికవరీ కోసం స్పెషలాఫీసర్ నియామకం**

తల్లాడ, జూలై 31, ప్రభాతవార్త

కుర్నవల్లి సొసైటీ పాలకవర్గాన్ని రద్దు చేయడం కోసం కమీషనర్ కె. సురేంద్ర మోహన్ ఖమ్మం డిసిఓకు సిఫారసు చేసినట్లు తెలిసింది. ఇటీవల పాలకవర్గం నిర్మించిన రైస్‌మిల్ నిర్మాణం అస్తవ్యస్తంగా ఉండటంతో ఈదురుగాలులకు నేలకొరిగిన విషయం తెలిసిందే. దీంతో జిల్లా కోఆపరేటివ్ అధికారి మిల్లు కూలిపోయిన సంఘటనలో విచారణకు ఆదేశించగా నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంలో కూలిందని, సొసైటీలో ఏకపక్షంగా తీర్మానాలు చేసి, నిధులు దుర్వినియోగంకు పాల్పడ్డారని అభియోగాలు నమోదు చేసి, విచారణాధికారి డిసిఓకు నివేదిక సమర్పించిన నేపథ్యంలో డిసిఓ కోటి ఆరు లక్షల వరకు అక్రమాలు జరిగాయని, దీనికి కారకులైన సీఈఓ, సొసైటీ చైర్మన్‌లను బాధ్యులని ఆరోపిస్తూ సీఈఓ సస్పెన్షన్‌కు గురయ్యారు. దీంతో సొసైటీ చైర్మన్, పాలకవర్గంపై కూడా చర్యలు తీసుకోవాలని కోఆపరేటివ్ అధికారులు కమీషనర్‌కు నివేదిక సమర్పించిన నేపథ్యంలో రెండు రోజుల్లో సొసైటీకి స్పెషలాఫీసర్‌ను నియమించిన నిధులు రికవరీ చేయాలని కమీషనర్ నుండి లేఖ అందినట్లు తెలిసింది.

## గుండ్ల రాకేష్‌కు పలువురు నివాళులు...

తల్లాడ, జూలై 31, ప్రభాతవార్త

ఇటీవల హైద్రాబాద్‌లో షెటిల్ ఆడుతూ గుండెపోటుతో క్రీడా మైదానంలోనే కుప్పకూలి మృతిచెందిన గుండ్ల రాకేష్ సంతాప సభకు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, తోటి క్రీడాకారులు వందల సంఖ్యలో తరలివచ్చారు. రాకేష్ మృతి క్రీడా రంగానికి తీరని లోటని, యువకులతో కలిసిమెలిసి మెలిగిన రాకేష్ మరణాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, దొడ్డా శ్రీనివాసరావు, కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, డి.వెంకటలాల్, జక్కంపూడి కిషోర్, దగ్గుల శ్రీనివాసరెడ్డి, జీవిఆర్, ఆపతి వెంకటరామారావు, పెరిక కిరణ్, గాదె కృష్ణారావు, కటికి కిరణ్, భూక్యా అంజయ్య, షేక్ ఈసుఫ్, కోడూరి వీరకృష్ణ, షేక్ మెహరాజ్, రేగళ్ళ పుల్లారెడ్డి, గుండ్ల నాగయ్య, వజ్రాల రామిరెడ్డి, షేక్ ఈసుబ్, బెల్లంకొండ అంజనేయులు, కోడూరి నాగేశ్వరరావు, కానిస్టేబుల్ బాలాజీ, పెరిక నాగేశ్వరరావు, బొడ్డు రామలక్ష్మణ్, షేక్ మెహరాజ్, పెరిక బసవయ్య తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా గుండ్ల రాకేష్ తల్లిదండ్రులను ఓదార్చారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



తుర్కపల్లి, జూలై 31 ప్రభాతవార్త

త్తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బెజ్జనమైన మణికంఠ పాముకాటుతో మరణించగా ఆయన పార్థివ దేహానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మణికంఠ పాముకాటుతో చనిపోవడం చాలా బాధాకరమైన విషయమని మృతుని తండ్రి ఆర్టీసీ డ్రైవర్ బెజ్జనమైన సంజీవ ను ఓదార్చారు. గ్రామంలో మణికంఠ మరణించడంతో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్, మాజీ సర్పంచ్ పోగుల ఆంజనేయులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## ఘనంగా యాదగిరిగుట్ట ప్రధానార్చకులు ఉద్యోగ విరమణ



యాదగిరిగుట్ట, జూలై 31 ప్రభాతవార్త

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయం ప్రధాన అర్చకులు నల్లన్ తీగల్ లక్ష్మీ నరసింహాచార్యులు ఉద్యోగ విరమణ గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు నల్లన్ తీగల్ లక్ష్మీ నరసింహ చార్యులు దంపతులను శాలువలు పుష్పగుచ్ఛం ప్రత్యేక పూలమాలలతో సత్కరించి ఆయన సేవలను



కొనియాడారు. గతంలో ఎవరు చేయని భవిష్యత్తులో ఎవరు చేయలేని విధంగా నల్లన్ తీగల్ లక్ష్మీ నరసింహ చార్యులు ఆలయానికి ఎన్నో సేవలు చేశారని, దీంతో మరింత ప్రత్యేకత సంతరించుకున్నదని ఆలయ అధికారులు అన్నారు. గజ్వేల్ రమేష్ బాబు, ఏఈఓ లు, సూపరిండెంట్లు, ఉప ప్రధాన అర్చకులు,అర్చక బృందం ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాజపేట గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

రాజపేట జూలై 31 ప్రభాతవార్త

రాజపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో గురువారం ఇంటర్మీడియట్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించారు. ప్రిన్సిపల్ సుధాకర్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం వరకు బైపిసి,ఎంపీసీ విభాగాలలో దరఖాస్తులు తీసుకున్న అనంతరం ఖాళీగా ఉన్న ఎంపీసీ విభాగంలో 12, బైపీసీ విభాగంలో 24 మంది విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్లు ఇచ్చారు. మొత్తం 36 మంది విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్లు ఇచ్చారు. బైపీసీ విభాగంలో ఎస్టీ కోటాలో ఖాళీ ఉందని ప్రిన్సిపల్ చెప్పారు.

## విద్యార్థులంతా శ్రద్ధగా మొక్కలు పెంచాలి



మేళ్లచెరువు జూలై 31 ప్రభాతవార్త

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం వన మహోత్సవం కార్యక్రమాలలో భాగంగా ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మొక్కలను నా టారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ విద్యార్థులంతా శ్రద్ధగా మొక్కలను పెంచాలని, ప్రతి విద్యార్థి ప్రతి సంవత్సరం ఒక మొక్కను నాటి త ప్పనిసరిగా పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి,ఏపివో కన్నెకంటి శైలజ,ఎంపివో కుడుముల జగదీష్ కుమార్‌తోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్మశానవాటిక అభివృద్ధికి మహా సిమెంట్ రూ.10 లక్షలు విరాళం



మేళ్లచెరువు జూలై 31 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో గల మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్‌వారు గురువారం స్థానిక మున్నూరు కాపు సంఘ హిందు స్మశాన వాటిక ప్రహరీ గోడ, ఆర్చి నిర్మాణములు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్లాంట్ హెడ్ నందనముడి శ్రీనివాసరావు సంఘ పెద్దలకు రూ.10 లక్షల విరాళం చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాపుసంఘ పెద్దలు బండ్ల భిక్షమయ్య,కొర్లపాటి లక్ష్మయ్య,కమతం శ్రీనివాసరావు,బుస్సా ఉపేందర్,వెంకటరావు,పసుపులేటి బాబు,సాదా కృష్ణయ్యతోపాటు పరిశ్రమ అధికారులు, కాపు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

నేరేడుచర్ల జూలై 31 ప్రభాతవార్త

ఆగస్టు 19 నుంచి 22 వరకు మేడ్చల్ లో జరగనున్న సిపిఐ నాల్గవ రాష్ట్ర మహాసభలను జయప్రద చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. గురువారం ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో మాట్లాడుతూ సంపూర్ణ స్వాతంత్రం కోసం మొట్టమొదట పిలుపునిచ్చిన పార్టీ సిపిఐ అని దున్నే వాడికి భూమి కావాలని తెలంగాణ సాయుధ పోరాటం నిర్వహించి పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘన చరిత్ర సిపిఐది పార్టీ అని, కార్మికుల శ్రమను దోచుకుంటున్న కార్పొరేట్ వర్గాలకు వ్యతిరేకంగా సమ్మెలు చేయించి ఎనిమిది గంటల పని విధానాన్ని అమలులోకి తెచ్చింది కమ్యూనిస్టు పార్టీ అని, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆవశ్యకతను గుర్తించి సాధించిన పార్టీ నాలుగవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు, సిపిఐ జాతీయ కార్యదర్శి డి రాజా ముఖ్యఅతిథిగా పాల్గొనే ఈ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సిపిఐ నాయకులు చాడా వెంకటరెడ్డి పల్లా వెంకటరెడ్డి సత్యం గన్నా చంద్రశేఖర్ పాల్గొంటారని ఆయన తెలిపార,ఈ కార్యక్రమంలో పట్టణ సిపిఐ కార్యదర్శి యల్ల బోయిన సింహాద్రి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికే భరత్ తదితరులు పాల్గొన్నారు